
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

కరీంనగర్

ఆదివారం ○ 20-8-2017



నాయకులతో మాట్లాడుతున్న మంత్రి ఈటల

అభివృద్ధిపై దృష్టి సారించండి

- ఎమ్మెల్యేలు చొరవతో పనులు పూర్తి చేయించాలి 7లో
- ప్రతినెలా అభివృద్ధి సమీక్ష చేద్దాం
- డబుల్ బెడ్‌రూంల పనులు వేగంగా జరగాలి
- జిల్లా నేతల సమావేశంలో మంత్రి ఈటల రాజేందర్


- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

వాన కురిసే.. రైతు మురిసే..

- ఊపందుకున్న నాట్లు
- 37,193 హెక్టార్లలో వరిసాగు
- 54,655 హెక్టార్లలో పత్తి
- సాగు లక్ష్యాల చేరువలో అన్నదాతలు

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఒక్కసారిగా వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. ఇప్పటికే సాధారణ అంచనాల్లో 69 శాతం సాగు పూర్తయింది. జిల్లాలో ఈ సంవత్సరం ఖరీఫ్‌లో 1,10,529 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేస్తారని అంచనా వేయగా 1,03,329 హెక్టార్లలో సాగు పూర్తయింది. ఈ యేడు సాగైన విస్తీర్ణంలో 50 శాతం పత్తి పంటనే ఉంది. వరి సాగు సాధారణ విస్తీర్ణం 37,096 హెక్టార్లు కాగా ఇప్పటికే 37,193 హెక్టార్లలో నాట్లు పూర్తయ్యాయి. పత్తి పంట సాగు చేసిన రైతులు ఖరీఫ్ సీజన్‌పై సంతోషంగానే ఉన్నా వరి రైతులు మాత్రం కొంత ఆందోళన చెందుతున్నారు.. జిల్లాకు ప్రధాన సాగునీటి వనరులైన శ్రీరాంసాగర్, ఎల్‌ఎండీకి నీరు రాకపోవడంతో ఆయకట్టు పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. శ్రీరాంసాగర్‌లో తొమ్మిది టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉండగా ఎల్‌ఎండీలో 7 టీఎంసీల నీరు వచ్చి చేరింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండితేతప్ప ఆయకట్టుకు నీరందే పరిస్థితి లేదు. దీంతో వరి పూర్తిగా వర్షాధార పంటగా మారితే దిగుబడి అంతంత మాత్రంగానే ఉంటుందని భావిస్తున్నారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్ 6లో







బీజేపీతోనే కరీంనగర్, తెలంగాణ అభివృద్ధి

- టీఆర్ఎస్ మూడేళ్లలో చేసిందేమీ లేదు
- జిల్లా అభివృద్ధి కోసం ఉద్యమిస్తాం
- కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్ 7లో

అన్నీ ఉన్నా..



బాలింతలతో కిటకిటలాడుతున్న ప్రసూతి వార్డు



మాతా శిశు సంరక్షణ కేంద్రం

- మాతా శిశు సంరక్షణ కేంద్రంలోకి ప్రసూతి వార్డును తరలించని అధికారులు 6లో
- కలెక్టర్ ఆదేశించినా పట్టించుకోని వైనం..
- ఇబ్బంది పడుతున్న బాలింతలు, బంధువులు

-సుల్తానాబాద్

నెల రోజుల్లో వెల్‌నెస్ సెంటర్

ఈహెచ్ఎస్, జెహెచ్ఎస్ సేవలపై డాక్టర్ పద్మ



-సుల్తానాబాద్

అధికారులతో మాట్లాడుతున్న పద్మ 8లో



ఎంపీ కవిత చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఫొటోగ్రాఫర్ శ్రీధర్

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌కు రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి

జగిత్యాల టౌన్ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జగిత్యాలకు చెందిన ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ పిట్టల శ్రీధర్ ద్వితీయ బహుమతి దక్కించుకున్నాడు. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో మురికి కాలువ నీటితో మొహం కడుక్కుంటున్న భిక్షగాడు ఫొటో ప్రదర్శించాడు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిజామాబాద్ ఎంపీ కవిత చేతులమీదుగా బహుమతి అందుకున్నాడు. సమాచార శాఖ వారు నిర్వహించిన పోటీల్లో కూడా శ్రీధర్‌కు కన్సోలేషన్ బహుమతి లభించగా, అల్లం నారాయణ, కమిషనర్ నవీన్ మిట్టల్ చేతులమీదుగా బహుమతి అందుకున్నాడు.



అల్లం నారాయణ, నవీన్‌మిట్టల్ చేతుల మీదుగా కన్సోలేషన్ బహుమతి



బహుమతికి ఎంపికైన ఫొటో

జిల్లా కీర్తి చంద్రికలకు

అద్దం పట్టిన కరీణ్ణగర ప్రశస్తిః

● కవి, రచయిత డాక్టర్ తత్వాది



నాకు నచ్చిన పుస్తకం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్ : సాహిత్యాభిరుచితో పాటు అభినివేశం గల డాక్టర్ తత్వాది ప్రమోద్‌కుమార్ చొప్పదండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి ఎంఏ, ఎంఫిల్, తెలుగు విశ్వ విద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టాను పొందారు. హైదరాబాద్ స్టేట్ తెలుగు - కన్నడ కథలు తులనాత్మక పరిశీలన అనే అంశంపై పరిశోధన చేశారు. మాట్లాడే చెట్టు పేరుతో నానీల కవితా సంపుటిని ప్రచురించారు. కన్నడ భాష నుంచి తెలుగులోకి కథలను అనువదించారు. ఎన్నో సాహిత్య సమావేశాల్లో కవితా గోష్టుల్లో పాల్గొని విస్తృతోపన్యాసాలు, కవితా పఠనాలు చేశారు. తనకు నచ్చిన పుస్తకం శ్రీభాష్యం విజయసారధి రాసిన కరీణ్ణగర జిల్లా ప్రశస్తిః అంటూ అభిప్రాయాలు ఇలా పంచుకున్నారు.

కరీంనగర్‌కు చెందిన శ్రీభాష్యం విజయసారధి సంస్కృతాంధ్ర ఉర్దూ భాషల్లో గొప్ప పండితులు. ఆయనకు వేదశాస్త్ర పురాణ ఇతిహాసాదుల్లో జ్యోతిషవాస్తు ఆగమ శాస్త్రాల్లో అపార ప్రజ్ఞ ఉంది. మందాకిని, భారతభారతి, మనోరమ, ప్రవీణ భారతమ్ వంటి శతాధిక సంస్కృత కావ్యాలు రాసిన ఆయన కరీణ్ణగర జిల్లా ప్రశస్థిః అంటూ ఉమ్మడి జిల్లా గురించి రాసిన పుస్తకం ఎంతో బాగుంది. సంస్కృత భాషలోనే ఉన్నా తెలుగులిపితో సామాన్య పాఠకులకు అర్థమయ్యేలా గానానికి అనుకూలంగా ఉంది. 2008లో దీన్ని శాతవాహన కళోత్సవాల్లో అప్పటి కలెక్టర్ ఆవిష్కరించారు. ఇందులో శాతవాహన చక్రవర్తుల శౌర్య పరాక్రమాలను, కళా సాహిత్య అంశాలను, ఆ కాలం నాటి విశేషాలను తెలియజేశారు. కోటిలింగాల, ధూళికట్ట, నగునూరు, పెద్ద



కరీణ్ణగర జిల్లా ప్రశస్తిః పుస్తకం

బొంకూరు వంటి చారిత్రక స్థలాల ప్రస్తావన కూడా ఉంది. గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో విస్తరించిన బొగ్గు గనులు, విద్యుదుత్పత్తి కేంద్రాల విషయం ఉంది. శ్రీరాంసాగర్, మానేరు నీరు ద్వారా పండే వ్యవసాయ వికాసం ఉంది. దేశ వ్యాప్తంగా విభిన్న రంగాలకు చెందిన జిల్లా వాసుల వల్ల మన గౌరవ మర్యాదలు పెరిగినాయని, వారంతా కరీంనగర్ సంపద అంటారు కవి. వేములవాడ, కాళేశ్వరం, ధర్మపురి, కొండగట్టు, కొత్తకొండ, నంబులాద్రి, తదితర ఆధ్యాత్మిక కేంద్రాలైన ఆలయాలను తన కవితామతల్లి స్పృశించింది. అనుష్టుప్, శార్దూల, వంశస్థ తదితర వృత్తాలతో అలవోకగా సులభంగా భావావిష్కరణ చేశారు. కలెక్టర్ పదాన్ని గొప్ప సమాహృత్‌గా, బొగ్గు గనులను కాలకార్త స్వరాకర గుహ అని, ఇండస్ట్రి పదాన్ని ఇంద్రశ్రియః అని, వకీల్ పదాని వాక్కీలాః అని సంస్కృతీకరించడం కవి ప్రతిభకు నిదర్శనం. జిల్లా ప్రశస్తి, కీర్తి చంద్రికలకు అద్దం పడుతున్న ఈ పుస్తకం అందరు చదువగలిగిందే.

కనువిందు చేస్తున్న 'బొమ్మలమ్మ' గుట్ట



● అందాలను ఆస్వాదిస్తున్న సందర్శకులు ● పచ్చదనంతో అలరారుతున్న చారిత్రక క్షేత్రం



గుట్టపై కొలువుదీరిన విగ్రహాలు



ఏ కాలంలోనూ ఎండిపోకుండా ఉండే ధర్మగుండం

గంగాధర : బొమ్మలమ్మ గుట్ట.. తొలి కంద పద్యానికి నిలయం.. జైనుల చరిత్రను చాటే శిలా సంపద.. గంగాధర మండలం కురిక్యాల, కొండన్నపల్లి గ్రామాల సరిహద్దులో ఉన్న ఈ గుట్ట ప్రస్తుతం పచ్చదనంతో చూపరులకు కనువిందు చేస్తోంది. క్రీ.శ 946 లో జైనుల చారిత్రక ఆధారాలు, ఆనవాళ్లను తెలిపే అనేక కళా ఖండాలు బొమ్మలమ్మ గుట్టపై ఉన్నాయి. చాళుక్య రాజు అరకేసరి ఆస్థాన కవి, పంప మహాకవి సోదరుడైన జైన వల్లభుడు తెలుగు, కన్నడ, సంస్కృత భాషల శాసనాలను గుట్టపై చెక్కించినట్టు చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తోంది. ఆనాడు బొమ్మలమ్మ గుట్టపై చెక్కిన శాసనాలే తెలుగుతో తొలి కంద పద్యాలని చరిత్రకారులు తేల్చారు. నాడు చెక్కిన శాసనాలు నేటికి శిలలపై చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఈ శాసనాలతోపాటు వేములవాడ చాళుక్యరాజు ప్రోత్సాహంతో ఇక్కడ జైనవల్లభుడు గండశిలపై జైన యక్షిణి, భరత, బాహుబలి, జైనమత స్థాపకుడు వృషభ దేవుడి విగ్రహాలు చెక్కాడు. ఈ గుట్టపై ఉద్యానవనం, క్షేత్రం ఉన్న ఆధారాలు ఉన్నాయి. ఇక్కడి నుంచి వేములవాడకు సొరంగ మార్గం ఉన్నట్టు పూర్వీకులు చెబుతారు. కరీంనగర్, జగిత్యాల ప్రధాన రహదారిని ఆనుకుని కొద్ది దూరంలో విశాలమైన బొమ్మలమ్మ గుట్ట కనువిందు చేస్తూ కనిపిస్తుంది. జైనవల్లభుడు తమ ఉనికి నిచాటుకోవడానికి గండ శిలలపై యక్షిణి, భరత, బహుబలి, జైనమత స్థాపకుడు వృషభ దేవుడి విగ్రహాలు చెక్కడం వల్ల బొమ్మలమ్మ గుట్టగా పిలుస్తారు..

● పెరిగిన సందర్శకుల తాకిడి...

పచ్చదనం పరుచుకుని చూడముచ్చటగా కనువిందు చేస్తున్న బొమ్మలమ్మ గుట్టకు సందర్శకుల తాకిడి పెరిగింది. ఆహ్లాదాన్ని కలిగించేలా పచ్చని చెట్లతో అలరారుతున్న గుట్టపై ఉన్న శిలా సంపద, శాసనాలు, శిలలపై చెక్కిన బొమ్మలమ్మ, భరత, బాహుబలి, యక్షిణి చిత్రాలు, చూడ ముచ్చటగా ఉన్న అందాలు సందర్శకులకు ఆకట్టుకుంటున్నాయి. ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఈ గుట్టను అభి వృద్ధి చేయాలని అప్పటి కరీంనగర్ జిల్లా కలెక్టర్ స్మితా సబర్వాల్ ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

13 వ ఆర్థిక సంఘం నిధుల క్రింద 10 లక్షల రూపాయలను కేటాయించారు. దీంతో గుట్టపైకి వెళ్లే మెట్ల మార్గం కొంత దూరం పూర్తి అయ్యిందే తప్పాపెద్దగా అభివృద్ధి జరిగింది లేదు. భావితరాలకు చారిత్రక నేపథ్యాన్ని అందించే బొమ్మలమ్మ గుట్టను ప్రభు త్వం పర్యాటక క్షేత్రంగా ప్రకటించి అభివృద్ధి చేయాలని జిల్లా వాసులు కోరుతున్నారు.



గుట్టపై నుండి తిలకిస్తే కనిపిస్తున్న పచ్చదనం పరుచుకున్న అందాలు



మెట్లపై నుంచి దిగి వెళ్తున్న సందర్శకులు

అగ్రికల్చర్ యూనివర్సిటీని సందర్శించిన ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి



యంత్రాలను పరిశీలిస్తున్న ఈద శంకర్‌రెడ్డి, బృందం సభ్యులు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: ముఖ్యమంత్రి ఆదేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కర్ణాటకలోని ఆధునిక వ్యవసాయ పద్దతులను పరిశీలించడానికి వెళ్లిన ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, కిషన్‌రావు, భూంరెడ్డిల బృందం రెండో రోజు పర్యటనలో భాగంగా యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ రాయచూరులో వివిధ విభాగాలలో పర్యటించారు. వ్యవసాయానికి వాడే నీరు, స్ప్రే రసాయనాలు వృథా కాకుండా అక్కడి శాస్త్రవేత్తలు రూపొందించిన నూతన యంత్రాలను పరిశీలించారు. ఈ యంత్రంతో మొక్కలు విరగకుండా, వ్యవసాయ కూలీలు లేకుండా అతి తక్కువ సమయంలో రసాయనిక ఎరువులు, నీరు పిచికారి చేస్తున్న విధానాన్ని బృందం తెలుసుకుంది. ఈ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తాము రూపొందించిన వెబ్‌సైట్‌లో రైతు ఏదేని పంట వేసిన తరువాత ఆ పంటకు చీడ పురుగులు, ఏదేని ఇతర వ్యాధులు సోకినా రైతు వెంటనే తన దగ్గరున్న ఫోన్‌లో ఆ పంట ఆకులను, ఆ పంటలో ఉన్న కీటకాలను ఫోటో తీసి ఆ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేస్తే వెంటనే ఆ పంటకు ఏ రసాయన ఎరువులు వాడాలో ఎంత మొత్తంలో వాడాలో ఎలా వాడాలో వివరణ ఇస్తుందని తెలిపారు. రైతు ఎక్కడికి వెళ్లకుండా తను ఉన్న ప్రదేశంలోనే సంబంధిత రోగానికి పరిష్కారం దొరుకుతుందని, దీని వల్ల రైతుకు సమయం వృథా కాకుండా పంట నష్ట తీవ్రతను తక్షణమే అరికట్టేందుకు దోహదపడుతుందని శాస్త్రవేత్తలు బృందానికి వివరించారు.

నిరంతర అన్వేషణతో ఉత్తమ ఫలితాలు

● వాగేశ్వరి కళాశాల సెక్రటరీ జి శ్రీనివాస్‌రెడ్డి



పట్టాలు పొందుతున్న విద్యార్థులు

తిమ్మాపూర్: విద్యార్థులు నిరంతర అన్వేషణతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని వాగేశ్వరి కళాశాల కార్యదర్శి డాక్టర్ జి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వాగేశ్వరి యంత్ర కళాశాలలోని ఆడిటోరియంలో శనివారం వార్షికస్నాతకోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమలోని శక్తిని గుర్తించాలని అప్పుడే ఉన్నత లక్ష్యాలు చేరుకోవడానికి మార్గం సుగుమం అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎన్‌వి రమణ ప్రిన్సిపాల్ (జెఎన్‌టీయుహెచ్‌సీఈఐ) జగిత్యాల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విలువలతో కూడిన విద్య సృజనాత్మకతను కొత్త విషయాలు తెలుసుకునేందుకు ఆసక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం ఇంజనీరింగ్, ఫార్మసి, ఎంబీఎ, ఎంసీఎ పూర్తి చేసిన విద్యార్థులకు వారి రంగాలలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. 2017వ సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కళాశాల కార్యదర్శి డాక్టర్ జి శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి జి శోభాదేవి, డైరెక్టర్లు వి వినోద్, ప్రిన్సిపాల్‌లు డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ ఎం శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ బి మనోహర్, డాక్టర్ పి అప్పారావు, డాక్టర్ బాబురావు పాల్గొన్నారు.

ఖాతాదారుని కుటుంబానికి లక్ష రూపాయల చెక్ పంపిణీ

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో మరణించిన చొక్కాల రాజేశం అనే ఖాతాదారుని కుటుంబానికి ది గాయత్రీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లక్ష రూపాయల బీమా చెక్కును అందజేసింది. బ్యాంకులో గాయత్రీ నిర్భయ సేవింగ్స్ ఖాతా కలిగి ఉన్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి వారసులకు లక్ష రూపాయలు అందేలా బ్యాంకు బీమా సౌకర్యం కల్పిస్తున్నది. శనివారం వాణినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ అయోధ్యరామారావు, బ్రాంచి మేనేజర్ జి లక్ష్మినారాయణ చేతులమీదుగా మృతుడి చొక్కాల రాజేశం భార్య లతకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అయోధ్యరామారావు మాట్లాడుతూ గాయత్రీ బ్యాంకు తెలంగాణవ్యాప్తంగా 21 బ్రాంచిలతో 650 కోట్ల వ్యాపారంతో 3 లక్షల 52 వేల మంది ఖాతాదారులకు సేవలందిస్తున్నదని అన్నారు.

కష్టపడి చదివి జీవిత పరమార్థాన్ని తెలుసుకోవాలి

● జ్యోతిష్మతి కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు



బోధిస్తున్న రవికాంత్

తిమ్మాపూర్: విద్యార్థులు భ్రమలకులోను కాకుండా కష్టపడి చదివి జీవిత పరమార్థాన్ని తెలుసుకోవాలని జ్యోతిష్మతి కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు అన్నారు. జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు హైదరాబాద్‌లోని సైకాలజిస్టు కన్సల్టింగ్ గ్రూప్ హెడ్ ఆర్ రవికాంత్ మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి విద్యార్థులే పునాది రాళ్ళు కావాలని మానసిక దౌర్భల్యంతో పిట్టల్లా నేలరాలి పోకూడదన్నారు. అఖండ భారతవనిని అచంచల భక్తి శ్రద్దలతో కాపాడుకుంటూ విశ్వ శ్రేయస్సుకు, శాంతికి సమిదలు కావాలని, కుల మత వర్గ వర్ణాలకు అతీతంగా దేశ సమగ్రతకు పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె వెంకట్రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పికె వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి విశ్వప్రకాశ్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

తెలుగు యువత జిల్లా కార్యవర్గంలో 49 మందికి చోటు

కరీంనగర్ టౌన్: తెలుగు యువత జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం యువత జిల్లా అధ్యక్షుడు గాజె రమేశ్ ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆమోదంతో విడుదల చేసిన ఈ జాబితాలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన, జిల్లా నలుమూలలకు చెందిన 49 మందికి స్థానం కల్పించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా గోపు అనిల్‌రెడ్డి (మానకొండూర్), నేరెళ్ల పర్శరాములు (చొప్పదండి), మారపల్లి రవి (హుజురాబాద్), గొల్లె వేణు (కరీంనగర్), మామిడి చంద్రమౌళి (హుస్నాబాద్), ప్రధాన కార్యదర్శులుగా గాజుల మహేశ్‌గౌడ్ (మానకొండూర్), ఎ వెంకటేశ్ గౌడ్ (చొప్పదండి), కార్యనిర్వహక కార్యదర్శులుగా ఎస్‌కె జావిద్ (కరీంనగర్), శ్రీరామోజుల సాయికుమార్ (చొప్పదండి), కొత్తూరు విజయ్ (హుజురాబాద్), పొనగంటి రాజ్‌కుమార్ (హుజురాబాద్), కంది సురేందర్‌రెడ్డి (మానకొండూర్), ఎం రమాకాంత్ (హుస్నాబాద్), కార్యదర్శులుగా కూర ప్రశాంత్‌రెడ్డి (కరీంనగర్), కొలిపాక కమలాకర్ (చొప్పదండి), పెరుమల్ల మల్లేశం (చొప్పదండి) కోరె సదానందం (హుజురాబాద్), తమ్మిన రాజు (మానకొండూర్), రొంటాల సురేందర్ (మానకొండూర్), చెన్నాడి శ్రీధర్‌రెడ్డి (మానకొండూర్), మేకల రవీందర్‌రెడ్డి (హుస్నాబాద్), మేకల సతీష్ (మానకొండూర్), అధికార ప్రతినిధులుగా పానుగంటి సత్యం (చొప్పదండి), మంద శంకరయ్య (చొప్పదండి), గుట్ల సునీల్ గవాస్కర్ (హుజురాబాద్), పల్లె కోమల్‌రెడ్డి (మానకొండూర్), గందె సంతోష్ (హుస్నాబాద్), ప్రచార కార్యదర్శిగా అస్తపురం శ్రీధర్ (కరీంనగర్), కోశాధికారిగా దాసరి భరత్‌రెడ్డి (మానకొండూర్), కార్యవర్గ సభ్యులుగా ఆస్తపురం వినోద్, బండారి ఆదిత్య, పత్తి నాగయ్య (కరీంనగర్), విష్ణు, బొంతల సురేష్, సామకూరి అనంత్‌రెడ్డి, రెడ్డి ప్రవీణ్ ముదిరాజ్, పాకాల విజయభాస్కర్‌రెడ్డి (మానకొండూర్), పోతు గంటి శ్రీనివాస్ (హుస్నాబాద్) లను నియమించారు.

30 మంది మందుబాబులకు జైలుశిక్ష, జరిమాన

కరీంనగర్ క్రైం: మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసుల్లో 30 మంది మందుబాబులకు కరీంనగర్ అడిషినల్ ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ (పీసీఆర్) ఎం రాజు జైలుశిక్ష, జరిమానాలు విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన 30 మంది మందుబాబులను మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. 14 మందికి జైలుశిక్ష, జరిమాన విధించగా మరో 16 మందికి జరిమాన విధించారు. జైలు శిక్ష, జరిమాన విధించబడిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. రాంనగర్‌కు చెందిన దూలం పృద్వీశంకర్‌కు ఆరు రోజులు, వరంగల్‌కు చెందిన ఆలకుంట్ల లక్ష్మన్, మార్కండేయనగర్‌కు చెందిన ఇప్పలపల్లి సాగర్, మీర్జాపూర్‌కు చెందిన ఇస్లావత్ బిరపతి, రాంనగర్‌కు చెందిన నాతాది కోమల్‌రెడ్డిలకు 5 రోజులు, కరీంనగర్‌కు చెందిన ములుగూరి వెంకటేశ్వర్లుకు నాలుగు రోజులు, కట్టరాంపూర్‌కు చెందిన గడప శంకరయ్య, బొమ్మకల్‌కు చెందిన నేరుమల్ల శంకర్, పూడూరుకు చెందిన చిలువేరి అశోక్‌లకు మూడు రోజులు, భగత్‌నగర్‌కు చెందిన చెట్టి తిరుపతి పటేల్, వరంగల్‌కు చెందిన సబావత్ బాలునాయక్, రేకుర్తికి చెందిన షేక్ ఫయాజ్ ఆలీ, కమాన్‌పూర్‌కు చెందిన మేడి ప్రవీణ్, బోయినపల్లికి చెందిన ఈసరి బాబుల్‌కు రెండు రోజుల జైలు శిక్ష, జరిమాన విధించారు. 30 మంది కి 72,400 రూపాయల జరిమాన విధించారు.

నేటి నుంచి ఉచిత యోగా శిక్షణ

సుభాష్‌నగర్: నగరంలోని శ్రీసాయి విజ్ఞాన కేంద్రం చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో 20వ తేదీ నుంచి పది రోజుల పాటు ధ్యాన, విజ్ఞాన, యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ట్రస్టు ఛైర్మన్ విశ్వనాథ్ తెలిపారు. నగరంలోని రూరల్ పోలీస్‌స్టేషన్ సమీపంలో గల స్వర్ణకార సంఘ భవనంలో ఉదయం 5.30 నుంచి 7.30, సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి గలవారు శిక్షణ పొందవచ్చని తెలిపారు. వివరాలకు 9493516960, 9492624547 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఎస్సారార్ కళాశాలలో గణిత వర్క్‌షాప్

సుభాష్‌నగర్: గణితంలో పట్టు సాధిస్తే పరిశోధనలు చాలా సులభమని కొత్త సెలబస్‌లోని మార్పులు, ఘాత శ్రేణి, శ్రేణి అభిసరణ, అపసరణ అంశాలు, గ్రాఫికల్ అనువర్తింపు అనే అంశాల అవగాహన సులభమని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత అధ్యాపకుడు ఈ కొంరయ్య అన్నారు. శనివారం నగరంలోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళశాలలో రెండో సంవత్సరం మూడో సెమిస్టర్ గణితంలో కొత్తగా ప్రవేశ పెట్టిన అంశాలపై వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై విషయ వివరణ చేశారు. విద్యార్థులు గణిత పరిశోధనలు చేయాలని, అభ్యాసన విషయ పటిష్టతకు ఉపయోగ పడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ పి నితిన్ అన్నారు. విద్యార్థులు వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రాష్ట్రంలోని వివిధ కళాశాలల గణిత అధ్యాపకులు హాజరై పై అంశంపై విషయ విశ్లేషణ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ అనుక్రమాల అభిసరణ, అపసరణ, శ్రేణి విశ్లేషణలపై పట్టు సాధించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల గణిత అధ్యాపకులు వి శ్రీనివాస్, ఎం రాజేష్, బి ఎలిజిబెత్‌రాణి, వి రాధాకిషన్, డాక్టర్ మాధవి, డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆటా ఇండియా అవార్డుకు సుజాత ఎంపిక



కరీంనగర్ కల్చరల్: అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆటా ఇండియా అందజేసే అవార్డుకు కరీంనగర్‌కు చెందిన రచయిత్రి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు డాక్టర్ అడువాల సుజాత ఎంపికయ్యారు. ఈ మేరకు భద్రాచలానికి చెందిన సంస్థ అధ్యక్షుడు బి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ రంగంతో పాటు వివిధ రంగాల్లో పని చేస్తున్న వ్యక్తులకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. అక్టోబర్ 8న సుజాత ఈ అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా అందుకుంటారు. జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయులు, కవులు, రచయతలు, రచయిత్రులతో పాటు డాక్టర్ నలిమెల భాస్కర్, అన్నవరం దేవేందర్, దాస్యం సేనాధిపతి, గాజోజు నాగభూషణం, బూర్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ మచ్చ హరిదాసు, ఇస్రత్ సుల్తానా, ఎంవి నర్సింహరెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రమోద్‌రెడ్డి

సుభాష్‌నగర్: మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ (టీకా) వివరాలతో రూపొందించిన కర పత్రాన్ని శనివారం లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ప్రమోద్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికీ వారి తల్లిదండ్రులు మీజిల్స్, రుబెల్లా టీకాను తప్పని సరిగా ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో జోనల్ ఛైర్మన్ ఎలగందుల మునిందర్, కరీంనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిట్టుమల్ల శ్రీనివాస్, కోశాధికారి శంకర్, ఫణీత, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యువజ సమితి జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్



గణేశ్‌నగర్: తెలంగాణ యువజన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా సత్తినేని శ్రీనివాస్‌ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సత్తినేని శ్రీనివాస్ మాట్లాడుతూ తన పైన నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పాధ్యక్షుడిగా ఆరెపల్లి సాయికృష్ణ, సంయుక్త కార్యదర్శిగా లక్ష్మన్, సంయుక్త కార్యదర్శిగా సతీష్, కార్యవర్గ సభ్యులుగా శ్రీధర్, వంశీలను ఎన్నుకున్నారు.

రోడ్లు వేయరు.. మరమ్మతులు చేయరు..

- ఇంకెన్నాళ్లీ అవస్థలు
- హౌసింగ్‌బోర్డు కాలనీవాసుల ఆవేదన



గుంతల మయంగా మారిన హౌసింగ్ బోర్డు ప్రధాన రహదారి

కరీంనగర్ టౌన్: చినుకు పడితే చాలు కాలు తీసి కాలు వేయడమే కష్టంగా మారుతున్నది. సంవత్సరాల నుంచి హౌసింగ్‌బోర్డు కాలనీలో ఇదే దుస్థితి కొనసాగుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కొత్తగా రోడ్లు వేయడం మాట అలా ఉంచితే కనీసం నడిచేందుకు వీలయ్యేలా మరమ్మతులు కూడా చేయడం లేదని హౌసింగ్‌బోర్డు కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం ఉన్న మట్టి రోడ్లను తవ్వి వదిలివేశారు. రోడ్ల మధ్యన పెద్దపెద్ద గోతులు ఏర్పడటంతో ఆటోలు, స్కూల్ బస్సులు కాలనీకి రావడం లేదని, తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటి వరకు అనేక సార్లు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కాలనీకి వచ్చి హామీలిచ్చారేగానీ నిధులు ఇవ్వడం లేదని వాపోతున్నారు. కనీసం సీఎం 100 కోట్ల నిధులలోనైనా, జనరల్ ఫండ్ నుంచి అయినా నిధులు వెచ్చించి రోడ్లను అభివృద్ధి చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



హౌసింగ్ బోర్డు నుంచి బైపాస్‌రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారి

రామేశ్వరాలయంలో శనీశ్వర హోమాలు

కరీంనగర్ కల్చరల్: జిల్లా కేంద్రంలోని కమాన్ రోడ్‌లో గల రామేశ్వరాలయంలో శనివారం 151 మంది దంపతులతో సామూహిక శనీశ్వర హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రధానార్చకుడు వురుమడ్ల శ్రీనివాసశర్మ నేతృత్వంలో ఋత్వికులు కలశ గణపతి పూజ పుణ్యాహవాచనం, సంకల్పం అనంతరం శని సంబంధ మంత్రాలతో హవనం జరిపారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస శర్మ మాట్లాడుతూ శ్రావణ మాసంలో శని త్రయోదశి సందర్భంగా ఈ ప్రత్యేక హవానాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనిగ్రహ సంచారం, ఫలాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర శర్మ, చల్లా మోహన్‌రెడ్డి, భూపతి చిరంజీవి, కొమురవెల్లి ప్రభాకర్, దేవిశెట్టి హన్మాండ్లు, ఒంటెల శ్రీనివాస్, ప్రవీణ్‌శర్మ, సంతోష్‌శర్మ పాల్గొన్నారు.

యువత లౌకిక ప్రగతిశీల భావాలను పెంపొందించుకోవాలి

టవర్‌సర్కిల్: దేశంలోనే అత్యధిక శాతం ఉన్న యవత లౌకికి, ప్రజాస్వామిక, ప్రగతిశీల భావాలను అలవర్చుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని బద్దం ఎల్లారెడ్డిభవన్‌లో ఏఐవైఎఫ్ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం పైడిపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో వైఫల్యం చెందాయన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా లక్షా 7 వేల ఉద్యోగాలను భర్తీ చేయడంలో మీనమేషాలను లెక్కిస్తున్నారని ఎద్దేవా చేశారు. విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎప్పటికప్పుడు ఎండగట్టాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ముల్కల మల్లేశం, బోనగిరి మహేందర్, నాయకులు బి యుగేంధర్, ఎం విజయన్‌రెడ్డి, కె అనీల్, బోయిని హరిక్రిష్ణ, మద్దెల దేవయ్య, ఊట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కోటి భావాలకు ప్రతీక ఫొటో : ఎమ్మెల్సీ

- ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం
- ప్రెస్ ఫొటోగ్రాఫర్లకు సన్మానం

సుభాష్‌నగర్: ఫొటోగ్రాఫర్లు తీసే ఛాయాచిత్రాలు కోటి భావాలకు ప్రతీకలుగా నిలుస్తాయని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ ఎం ప్రమోద్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్స్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో స్థానిక మంకమ్మతోటలోని వైశ్యభవన్‌లో పలువురు ఫొటోగ్రాఫర్లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాత్రికేయులు రాసే వార్తలకు ప్రాణం పోసేది ఫొటోలేనని అన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి రాజేశం, లయన్స్ క్లబ్ ప్రతినిధులు చిదుర సురేష్, కొండా వేణుమూర్తి, మునిపెల్లి ఫణిత మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్స్ వివిధ శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు నడిపెల్లి ప్రసాదరావు, శ్రీనివాసరె డ్డి, పాత శేఖర్, బద్రుద్దీన్ కిమాని, ఎం ఫనిత, రమాదేవి, రాధ, శ్రీనివాస్, చిట్టుమల్ల శ్రీనివాస్, ఎలగందుల మునిందర్, టి లక్ష్మినారాయణ, ఎన్ రమేశ్ పాల్గొన్నారు.

- ప్రెస్ ఫొటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను నగరంలోని ప్రెస్‌భవన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేక్‌ను కట్‌చేశారు. టీయుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు తాడూరి కరుణాకర్, ప్రధానకార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, ప్రెస్‌ఫొటోగ్రాఫర్ వై రాధాకృష్ణ, ఎండీ షకూర్, రాకూర్ సంతోష్‌సింగ్, పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్

నేడు మాజీ సైనికుల హౌసింగ్ సొసైటీ సమావేశం

టవర్‌సర్కిల్: సైనిక దళాల, మాజీ సైనికుల హౌసింగ్ సొసైటీ 8వ సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రెస్‌భవన్(కరీంనగర్)లో నిర్వహిస్తున్నామని మాజీ సైనికుల హౌసింగ్ సొసైటీ కార్యదర్శి రావుల రంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులందరు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

'న్యాయమూర్తిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి'

కరీంనగర్ లీగల్: జగిత్యాల జిల్లా అదనపు న్యాయమూర్తి రంజన్‌కుమార్‌ను సస్పెన్షన్‌కు గురిచేయడం సమంజసం కాదని వెంటనే ఎత్తివేయాల ని జిల్లా ఎస్సీ, ఎస్టీ న్యాయవాద అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంతమంది న్యాయవాదులు ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగా ఏకపక్షంగా విచారించి నిర్ణ యం తీసుకోవడం అన్యాయమని పేర్కొన్నారు. పునరాలోచించి న్యాయమూర్తిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆ ప్రకటనలో కోరారు.

43వ డివిజన్‌లో మేయర్ పర్యటన

కరీంనగర్ టౌన్: నగరంలోని 43వ డివిజన్‌లో మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ శనివారం పర్యటించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఆ డివిజన్‌లోని లోతట్టు ప్రాంతమైన నవీనకుర్మవాడలో కొన్ని ఇళ్లలోకి వర్షపునీరు రావడంతో కార్పొరేటర్ కర్రెలింగయ్య మేయర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనితో మేయర్ లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. అంచనాలు తయారు చేసి తిరిగి ఇళ్లలోకి నీరు రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కర్రె అనిల్‌కుమార్, శంకర్, రవికుమార్, రాజు పాల్గొన్నారు.

మధ్యమ విశారద పరీక్ష ఫీజు చెల్లింపు గడువు తేదీ15

కరీంనగర్ టౌన్: అలహాబాద్ హిందీ సాహిత్య సమ్మేళన్ వారు డిసెంబర్‌లో నిర్వహించే హిందీ మధ్యమ విశారద (డిగ్రీ వన్‌సిట్టింగ్), ఉత్తమ సాహిత్యరత్న (పీజీ) పరీక్షల ఫీజు చెల్లింపు గడువు సెప్టెంబర్ 17వ తేదీ అని హిందీ ప్రచారక్ పెద్దిరాజు సత్యనారాయణరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎసెస్సీ పూర్తి చేసిన వారు మధ్యమ విశారద, ఇంటర్, డిగ్రీ చదివిన వారు సాహిత్యరత్న పరీక్షకు అర్హులని, వివరాలకు 9346958732లో సంప్రదించాలని కోరారు.

అడుగు వేస్తే..జారుడే

● గుజ్జులపల్లె గ్రామంలో బురదమయంగా రోడ్లు ● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
● నాట్లు వేసి నిరసన తెలిపిన మహిళలు

సైదాపూర్: మండలంలోని గుజ్జులపల్లె గ్రామంలోని రోడ్లు చినుకు పడితే చిత్తడిగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారుంది. గ్రామంలో మొత్తం మట్టి రోడ్లు ఉన్నాయి. దాంతో ఆ మట్టి రోడ్లలో గుంతలు ఏర్పడి వాటిలో నీళ్ల నిలిచి వాహనాల రాకపోకలతో మొత్తం బురుదమయంగా మారి నడవడానికి ఇబ్బందిగా ఉంటుందని గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామం బురుదతో నిండిపోయి అడుగు వేస్తే ఆమడదూరం పోతోందన్నారు. గ్రామంలో ఎక్కడా సీసీ రోడ్డు లేక మొత్తం నీరు నిలిచి ఇండ్లకు వస్తున్నాయని వాపోతున్నారు. అంతేగాక రోడ్డు ప్రక్కన ఉన్న ఇండ్లల్లోకి వాహనాల రాకపోకలతో నీళ్ల చిల్లి కంపు కొడుతోందని రోడ్డు పక్కన నివాసం ఉన్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని గుజ్జులపల్లె ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత వరకు గ్రామంలో ఒకే ఒక సీసీ రోడ్డు నిర్మించారని, మిగతా గల్లీలో మొత్తం మట్టి రోడ్లు ఉండి ఉండటంతో నానా పాట్లు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మించి గ్రామాలను అభివృద్ధి చేయాలని చూస్తుంటే గ్రామ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు దానిని తుంగలో తొక్కుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు కనీసం గుంతలు పడ్డ చోట మొరం కూడా పోయడం లేదని వారు మండిపడుతున్నారు. బురదను భరించలేక గ్రామ హహిళలు రోడ్లపై నాట్లు వేసి నిరసన తెలిపారు. గ్రామ యువకులు ఈ ఫోటోలను ఫేస్‌బుక్‌లో, వాట్సప్‌లో పెట్టడంతో సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని మొరంతో గుంతలు పూడ్చి సీసీ రోడ్లు నిర్మించాలని కోరుతున్నారు.



బురదమయంగా మారిన రోడ్డు..రోడ్డుపైనే నాట్లు వేస్తున్న మహిళలు

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

వీణవంక: మండల కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఫొటోగ్రఫీ మండల కమిటీని ఎన్నుకున్నారు. అ ధ్యక్షుడిగా కాంతాల శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా తాటిపాముల శ్రీనివాస్, కోశాధికారిగా కంకల సంతోష్, ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజును ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు సం గెం మోహన్, ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.


వీణవంకలో కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

అనాథాశ్రమంలో అన్నదానం

హుజూరాబాద్: ప్రపంచ ఫొటోగ్రఫీని దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రంగాపూర్ గ్రామంలోని విష్ణు అనాధశ్రమంలో హుజూరాబాద్ ఫొటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రమేష్, రాజేందర్, సుధాకర్, రవిందర్, రాజు గౌడ్, రాకేశ్, శ్రీశైలం, ప్రసాద్, అమ్జద్, విక్రమ్ పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో మహా పాదయాత్ర

వీణవంక: రజక కులస్థులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ్ల శ్రీలక్ష్మి భద్రాది కొత్తగూడేం జిల్లాలో జూలై 2న పాదయాత్ర ప్రారంభించి శనివారం మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా పాదయాత్రకు రజకులు ఘనంగా స్వాగతం పలికారు. అక్టోబర్ 13న హైద్రాబాద్ నిజాం కాలేజ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పాదయాత్రలో పూసాల సంపత్, సమ్మయ్య, మొండయ్య, చంద్రయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో ప్రవేశాలకు..

దరఖాస్తుల ఆహ్వానం

సైదాపూర్: సైదాపూర్ మండలంలోని ఆకునూర్ గ్రామంలో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ ఎం స్వప్న తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో 6వ తరగతిలో-17, 7వ తరగతిలో-20, 8వ తరగతిలో-10 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులు ఈ నెల 24వ తేదీలోగా పాఠశాలలో సంప్రదించాలన్నారు. కేజీబీవీ పాఠశాలలో చేరే విద్యార్థులకు పోషక విలువలతో కూడిన భోజనం, హాస్టల్ సౌకర్యం, ఏఎన్ఎం పర్యవేక్షణలో పిల్లల ఆరోగ్యం, పిల్లలకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, నెలసరి స్టైఫండ్, ట్రంక్‌బాక్స్, దుప్పట్లు, ఉచితంగా ఇస్తారని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన, డిజిటల్ తరగతుల నిర్వాహణ ఉంటుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న విద్యార్థులకు తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

సీపీఎస్‌ను ప్రభుత్వం రద్దు చేయాలి

వీణవంక: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కాంట్రిబ్యూటరీ పింఛన్ పథకం (సీపీఎస్)ను రద్దు చేయాలని పీఆర్‌టీయూ-టీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు తూకారాం, బి దయాకర్‌రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేయాలని ఉద్యోగులు సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవు ఉద్యమానికి మద్దతిస్తున్నామన్నారు. గత దశాబ్ద కాలంగా ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ప్రభుత్వాలు స్పందించకపోవడం విచారకరమన్నారు. సామూహిక సెలవు ఉద్యమంలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

వృద్ధురాలిపై అత్యాచారయత్నం

వీణవంక: మండల కేంద్రానికి చెందిన ఓ 70 ఏళ్ల వృద్ధురాలిపై అదే గ్రామానికి చెందిన కమ్మిళ్ల ప్రసాద్ అలియాస్ శ్రీనివాస్ ఇటీవల వృద్ధురాలిపై అత్యాచారయత్నం చేయగా వృద్ధురాలు కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు రాగానే పారిపోయాడు. శుక్రవారం ఫిర్యాదు చేయగా ప్రసాద్‌తో పాటు మరో ఆ రుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మాస్టర్స్‌లో ఫ్రెషర్స్ డే హంగామా



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

జమ్మికుంట రూరల్: పట్టణంలోని మాస్టర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలను స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట, పాటలు, నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ పాపయ్యలు మాట్లాడుతూ కార్పోరేట్‌గా దీటుగా నాణ్యమైన విద్యను తమ కళాశాల విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు.

వసతి గృహాల్లో కనీస వసతులు కల్పించాలి

జమ్మికుంట రూరల్: ప్రభుత్వ వసతి గృహాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ విద్యార్థి యువజన సమితి నాయకులు అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు కావాస్తున్న ఇప్పటి వరకు నోట్‌బుక్స్ అందజేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు వంశీ, ఆదిత్య, అశోక్, స్వామి పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

ఇల్లందకుంట: మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన రామంచ సందీప్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు. అదే గ్రామానికి చెందిన బచ్చుల రాజు సైకిల్‌పై వెళ్తుండగా బైక్‌పై నుంచి వచ్చిన సందీప్ సైకిల్‌ను ఢీ కొట్టడంతో రాజు కాలు విరిగింది. రాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ధర్నా చౌక్‌ను పరిరక్షించుకుందాం

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కర్రె భిక్షపతి

హుజూరాబాద్ టౌన్: రాష్ట్ర రాజధానిలోని ఇందిరా పార్క్‌లో గల ధర్నా చౌక్‌ను పరిరక్షించుకుందామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కర్రె భిక్షపతి అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్య రీతిలో తమ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం ధర్నా చౌక్ కేంద్రంగా ఉద్యమాలు జరిగేవన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టీఆర్ఎస్ పార్టీతో సహా పార్టీలకతీతంగా 12 ఏళ్ల పాటు ధర్నా చౌక్‌లో నిరసన కార్యక్రమాలు జరిగేవన్నారు. సీఎం కేసీఆర్ కూడా పలు కార్యక్రమాలలో పాల్గొన్నట్లు ఆయన గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ నిజాం సర్కారును మించి నియంతలా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం, ధర్నా చౌక్‌ను పరిరక్షించుట కోసం వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 21న ఢిల్లీలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. దీనిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇందిరాపార్క్‌లోని ధర్నా చౌక్ పరిరక్షణ కోసం నిరంతరం ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గోవిందుల రవి, సీపీఐ పట్టణ కార్యదర్శి ముద్రవేని వేణుగోపాల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కర్రె భిక్షపతి

గణపతి నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ రమణామూర్తి

హుజూరాబాద్ టౌన్: ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే గణపతి నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని హుజూరాబాద్ టౌన్ సీఐ వీవీ రమణామూర్తి కోరారు. శనివారం పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో గణపతి ఉత్సవ కమిటీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్ కోసం అనుమతి పొందాలన్నారు. డీజేలకు అనుమతి లేదన్నారు. మతసామరస్యతను కాపాడాలన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. మత్తు, మద్యం వంటివి సేవించరాదన్నారు. భక్తిభావంతో ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు ఇప్పించాలి

సుభాష్‌నగర్: బీసీ అభివృద్ధిశాఖ వసతి గృహాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు ఇప్పించాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ అభివృద్ధిశాఖల హాస్టల్స్ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె లక్ష్మీనర్సయ్య, ఎం సంజీవయ్య కోరారు. శనివారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలుగా వేతనాలు రావడం లేదని పేర్కొన్నారు. బదిలీలు, డిప్యూటేషన్లు రద్దు చేసి వేతనాలను ఇప్పించాలని కోరారు.

వినాయక చవితి ఏర్పాట్ల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ

22న కార్పొరేషన్ ముట్టడి

- అభివృద్ధి పనుల నాణ్యతపై విచారణ జరిపించాలి
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

కరీంనగర్ టౌన్: హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొనే వినాయక నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల విషయంలో మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహించడం దురదృష్టకరమని బీజేపీ రాష్ట్ర అధికారప్రతినిధి, సీనియర్ కార్పొరేటర్ బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. వినాయక చవితి పండుగకు కేవలం 5 రోజులే ఉన్నప్పటికీ ఇప్పటి వరకు కూడా పనులు ప్రారంభించక పోవడం హిందువుల మనోభావాలు దెబ్బ తీయడమేనని అన్నారు. సోమవారం సాయంత్రం లోగా పనులు ప్రారంభించనట్లయితే అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 22న నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. శనివారం బీజేపీ నగర కార్యవర్గ సమావేశం బీజేపీ నగర అధ్యక్షుడు బేతి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జగిత్యాల రోడ్డులోని గౌరీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ప్రతి సంవత్సరం ఇదే తరహాలో వినాయక చవితి ఏర్పాట్లలో ముందస్తు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం నిమజ్జన ఏర్పాట్లకు మాత్రమే తూతూమంత్రంగా పనులు చేపడుతూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. 25న వినాయక చవితి పండగ ఉందని, ఆ రోజు నుంచే నవరాత్రోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిసినప్పటికీ అధ్వానంగా మారిన రోడ్లపై కనీసం మరమ్మతులు కూడా చేయలేదన్నారు. అడ్డుగా ఉన్న చెట్లు, విద్యుత్ తీగలను తొలగించక పోవడంతో విగ్రహాలను పూజ మండపాలకు చేర్చడమే కష్టతరమైపోతుందన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల నాణ్యతపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శులు దుబాల శ్రీనివాస్, బండ రమణారెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ పూర్తి సమయ విస్తారక్ వి సాయికుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్శేటి సంపత్, ఉపాధ్యక్షుడు సింగిరాల రామరాజు, ఎండీ ముజీబ్, బీజేపీ నగర ఉపాధ్యక్షుడు సంజీత్‌సింగ్, ముప్పిడి సునీల్, పొన్నం మొండయ్య గౌడ్, జెల్లోజు చిట్టి బాబు, దేవిశెట్టి నవీన్‌కుమార్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సుంకె యశోద, బీజేపీ నగర కార్యదర్శులు బండ అనిత, కోశాధికారి పసుల విజయ్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల నరేష్, మామిడి రమేష్, సంతోష్, బీజేవైఎం నగర అధ్యక్షుడు కచ్చు రవి, నాయకులు కటకం లోకేష్, కుతాడి రమేష్, ఎండి పర్వేజ్, నాగవెల్లి భాస్కర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీనిలయంలో ముగిసిన శ్రావణ మాస ఉత్సవాలు, వరుణ అభిషేకాలు

కరీంనగర్ కల్చరల్: స్థానిక గణేశ్‌నగర్‌లోని శ్రీనిలయంలో ప్రతి సంవత్సరం శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని చివర మూడు రోజులు జరిగే ఉత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ముగిశాయి. జ్యోతిష్య వాస్తు ఆగమ శాస్త్ర పండితుడు నమిలకొండ రమణాచార్య స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం మహాక్రీయాగం, వరుణ యాగం, శనివారం ఆంజనేయస్వామి వారికి పంచామృత, మన్యుపాశుపద అభిషేకాలు నిర్వహించారు. వరుణ కలశస్థాపన చేసి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచే ప్రారంభమైన అభిషేకాలలో వలు ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 63 మంది దంపతులు పూజలో పాల్గొన్నారు. మధ్యాహ్నం వరకు సాగిన పూజ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రమణాచార్య స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లోక కళ్యాణార్థం శ్రావణ మాసంలో ఈ పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం శ్రావణ మాసం చివరన పునర్వసు నక్షత్రంతో కూడిన శని త్రయోదశి రావడం విశేషమని, ఈ రోజున శనితో పాటు ఆంజనేయ స్వామి వారిని ఆరాధించిన వారికి అరిష్టాలు తొలుగుతాయన్నారు. కార్యక్రమంలో వేద పండితులు రామకృష్ణమాచార్య స్వామి, కమలాకరాచార్య స్వామి, ప్రణీత్‌స్వామి, శ్రీధరాచార్యులు, రాజకుమారాచార్య, విష్ణుమాచార్య, భక్తులు పాల్గొన్నారు.

ఆత్మహత్యలపై లఘుచిత్రం ప్రారంభం


లఘు చిత్రానికి క్లాప్ కొడుతున్న పవన్‌కుమార్

కరీంనగర్ కల్చరల్: ఆత్మహత్యలను అదుపు చేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు అను అంశంపై అవగాహన కల్పించడానికి స్యూసైడల్ బిహేవియర్స్ లఘు చిత్రాన్ని శనివారం డాక్టర్ పవన్‌కుమార్ కులకర్ణి క్లాప్ కొట్టి ప్రారంభించారు. విజయలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ సైకియాట్రిస్టు డాక్టర్ పవన్ కుమార్ కులకర్ణి నిర్మిస్తున్న చిత్రాన్ని కమాన్ దగ్గర వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రారంభించారు. మాస్క్ ఇనిస్టిట్యూట్ చైర్మన్, దర్శకుడు అనసూరి భూనాథాచారి మాట్లాడుతూ మానసిక వైద్య నిపుణుల సలహాలు, సూచనల మేరకు కథను తయారు చేశామని వచ్చే నెలలో నేషనల్ సైకియాట్రిక్ డే రోజున విడుదల చేస్తామన్నారు. నటీనటులు సీత, తిప్పర్తి ప్రభు, మాస్క్ విద్యార్థులు, మేకప్ శ్రీరామోజు అశోక్, కెమెరామెన్స్ మార్క శ్రీధర్, భద్ర, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ముత్తోజు శ్రీనివాస్, ఎడ్ల మల్లేశం, కడార్ల శివప్రసాద్, కాయితోజు పవన్, ఆలయ ధర్మకర్త అనసూరి రమేశ్, కడలి గోపాల్‌రావు, తాడూరి మధు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్ఐవోఎస్ పరీక్ష

కరీంనగర్ రూరల్: కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లోని 30 గ్రామాల్లో ఆదివారం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ అక్షరాస్యత పరీక్ష నిర్వహించనున్నట్లు సాక్షర భారత్‌మండల కో-ఆర్డినేటర్ గుడిపాక మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్ఐవోఎస్ పరీక్షరాసి సి గ్రేడ్ పొందిన అభ్యాసకులు, అమ్మ-నాన్న చదువు కార్యక్రమంలో చదువుకున్న అభ్యాసకులకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బడిమానేసిన వారు తమ గ్రామంలోని సాక్షర భారత్ గ్రామ కో-ఆర్డినేటర్‌ను సంప్రదించి తమ పేరు నమోదు చేసుకొని పరీక్ష రాయాలని పేర్కొన్నారు. ఉత్తీర్ణత పొందిన వారికి అర్హత సర్టిఫికెట్ అందజేస్తామని పేర్కొన్నారు. అభ్యాసకులు సకాలంలో పరీక్షకు హాజరు కావాలని కోరారు.

గొలుసు దొంగ అరెస్టు

కరీంనగర్ క్రైం: ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక చైన్ స్నాచర్‌ను కరీంనగర్ రెండో టౌన్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌కు బారాబంకీ జిల్లా కుర్సి ప్రాంతానికి చెందిన ఎండీ నఫీస్ అనే దొంగను పోలీసులు అరెస్టు చేశారు. నఫీస్ గత కొంతకాలంగా కరీంనగర్‌లో చీరలకు మొగ్గం వర్క్ చేస్తూ ఇక్కడే ఉంటున్నాడు. ఖర్చులకు డబ్బులు సరిపోక దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్న నఫీజ్ ఈ నెల 13న జ్యోతినగర్‌లో ఒక మహిళ మెడలో ఒకటిన్నర తులాల బంగారు గొలుసును తెంపుకొని పారిపోయాడు. ఈ మేరకు బాధితురాలు కరీంనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు శనివారం వాహనాల తనిఖీ చేస్తుండగా మంకమ్మతోటలో అనుమానాస్పదంగా కనబడ్డ నఫీస్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా చైన్ స్నాచింగ్ చేసినట్టు ఒప్పుకున్నాడు. బంగారు గొలుసును పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

23న అపోలో ఫార్మసీలో ఇంటర్వ్యూలు

కరీంనగర్ టౌన్: జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు అపోలో ఫార్మసీ రిటైల్‌లో ఫార్మసిస్టుగా హైదరాబాద్‌లో ఉద్యోగావకాశాలు కలవని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. 120 ఖాళీలకుగాను ఈ నెల 23న ఉదయం 10 గంటలకు ఈజీఎంఎం కార్యాలయం, స్వశక్తి కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. 10వ తరగతి నుంచి డిగ్రీ చదివిన(యువత), బిఫార్మసీ, డిఫార్మసీ, ఎంఫార్మసీ చదివిన(యువతీ, యువకులు)వారు అర్హులని, 19 నుంచి 30 సంవత్సరాల్లోపు వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. జీతం 9,380 నుంచి 10,380 రూపాయల వేతనం ఉంటుందని తెలిపారు. వివరాలతో కూడిన బయోడేటా, ఆధార్ కార్డు జిరాక్స్‌తో ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

6 నుంచి అర్బన్ పాఠశాలల క్రీడోత్సవాలు


మాట్లాడుతున్న ఎంఈఓ చొక్కారెడ్డి

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ పాఠశాలల క్రీడా పోటీలను సెప్టెంబర్ 6 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ మండల విద్యాధికారి చొక్కారెడ్డి తెలిపారు. శనివారం కరీంనగర్ సప్తగిరికాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అర్బన్ పీఈటీల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరీంనగర్ అర్బన్ జట్లు జిల్లాస్థాయి పోటీల్లో విజయఢంకా మోగించాలన్నారు. జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి నర్సయ్య, కరీంనగర్ అర్బన్ పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. అండర్-14, 17 విభాగంలో బాల బాలికలకు వేరు వేరుగా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6న బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, 7న బాలురకు ఖోఖో, కబడ్డీ, ఎవాలీబాల్, 9న బాలబాలికలకు అథ్లెటిక్స్‌లో పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 6, 7, 8 తరగతులకు చెందిన 2004 సంవత్సరం తర్వాత పుట్టిన వారు అండర్ 14 విభాగంలోకి 9, 10వ తరగతులకు చెందిన 2001 సంవత్సరం తరువాత పుట్టిన వారు అండర్-17 కేటగిరి పరిధిలోకి వస్తారన్నారు. పోటీల్లో పాల్గొనే ప్రతి పాఠశాల సెప్టెంబర్ 4 లోపు 1000 రూపాయల ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. సెప్టెంబర్ 4 మధ్యాహ్నం 4 గంటల లోపు ఎంట్రీలను అందజేయాలన్నారు. ఈ సమావేశంలో పీఈటీ, పీడీలు రవూఫ్ అహ్మద్, ప్రేంరెడ్డి, లక్ష్మీనారాయణ, పులి రమేశ్, సిలివేరి మహేందర్, గోలి సుధాకర్, శ్రీధర్, మహేశ్, అనిల్, వర్మ, రాజేందర్, ప్రకాశ్, మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం నిధులను కార్పొరేషన్‌కు కేటాయించాలి

కరీంనగర్ టౌన్: నగర అభివృద్ధికి సీఎం కేటాయించిన 100 కోట్ల రూపాయలను తిరిగి నగరపాలక సంస్థకే కేటాయించి పనులు త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్, బీజేపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాపర్తి విజయ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే ఆర్అండ్‌బి, పబ్లిక్ హెల్త్ శాఖలు నిర్వహిస్తున్న పనుల ద్వారా నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధుల మళ్లింపు జీవోను ఉపసంహరించుకొని తిరిగి మున్సిపాలిటీకి ఇస్తూ మరో జీవో జారీచేయాలన్నారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాచేస్తామని ఆమె హెచ్చరించారు.


కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బీజేపీ ఫ్లోర్‌లీడర్ రాపర్తి విజయ

శరవేగంగా గోదాం నిర్మాణ పనులు

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని అరకాలపల్లి శివారులో ఉపాధి హామీ పథకంలో 2013-14 సంవత్సరానికి గాను రూ.40 లక్షల నిధులను ధాన్యం నిల్వ చేసేందుకు ప్రభుత్వం గోదాం నిర్మాణానికి కేటాయించింది. కొన్ని సంవత్సరాల తరబడి ఈప్రాంతంలో కొనుగోలు కేంద్రాలు, ధాన్యం నిల్వ కేంద్రాలు లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ధాన్యం నిల్వ చేసే గోదాం నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో నిధులు మంజూరీ చేసి, పనులు చురుగ్గా కొనసాగుతున్న దానిపై ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నిర్మాణ దశలో ఉన్న గోదాం పనులు

ఈ ధాన్యం నిల్వ గోదాం ఏర్పాటుతో మండలంలోని ముదిమాణిక్యం, గాగిరెడ్డిపల్లి, ఇందుర్తి, ఓగులాపూర్, కోహెడ మండలంలోని నార్లపురం, గొట్లమిట్ల, కూరెల్ల, వరికోలు రెండు మండలాల్లోని రైతులకు ఉపయోగంలోకి వస్తుందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పనులు మరింత వేగవంతం చేసి వచ్చే సీజన్‌లో కొనుగోలు చేసే ధాన్యాన్ని గోదాం ప్రారంభించాలని రెండు మండలాల రైతులు కాంట్రాక్టర్, అధికారులను కోరుతున్నారు.

శంకరపట్నంలో భారీ వర్షం

శంకరపట్నం: శంకరపట్నంలో శనివారం భారీ వర్షం కురిసింది. రోజంతా వర్షం కురియడంతో వ్యవసాయ పనులకు ఆటంకాలు ఏర్పడడమే కాకుండా కూలీలు పనులకు వెళ్లలేదు.అన్ని గ్రామాలలో వర్షం కురియడంతో వాగులు,వంకలు, ఒర్రెలు వరద రూపంలో ప్రవహించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. గొర్రె కాపరులకు వర్షంతో ఆటంకంతో పాటు గొర్రెలు వణుకు పుచ్చుకుంది. దీంతో గొర్రెల మందలను కాపరులు చెట్ల కిందనే సేద తీర్చే పరిస్థితులు ఏర్పడ్డాయి.

రెడ్డి జాగృతి నియోజకవర్గ ఇన్‌చార్జిగా శ్రీధర్‌రెడ్డి



శంకరపట్నం: మండలంలోని చింతగుట్ట గ్రామానికి చెందిన భీరం శ్రీధర్‌రెడ్డిని రెడ్డి జాగృతి మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమిస్తూసంఘం జిల్లా అధ్యక్షులు పోరెడ్డి శంతన్‌రెడ్డి జారీ చేసిన నియామక పత్రంలో తెలిపారు. అంతేకాకుండా శ్రీధర్‌రెడ్డిని అదనంగా మండల ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించినట్లు ఆయన తెలిపారు.

కస్తూర్భా పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

శంకరపట్నం: ప్రభుత్వం విద్యార్థులకు ప్రవేశపెట్టిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేశవపట్నం కస్తూర్భాగాంధీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వప్న అన్నారు. 2017-18 విద్యా సంవత్సరానికి గాను 6-10వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 14సంవత్సరాలలోపు బాలికలందరూ దరఖాస్తు చేసుకొని ప్రవేశం పొందాలన్నారు.దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తిమ్మాపూర్‌లో...

తిమ్మాపూర్: మండలంలోని కెజిబివి పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతివరకు వయస్సు 11 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వరకు గల అమ్మాయిలకు ప్రవేశం కొరకు అర్హులని ఎస్ఓ శకుంతల తెలిపారు. ఇక్కడ ఎలాంటి ప్రవేశ పరీక్ష నిర్వహించబడదన్నారు. అన్ని సామాజిక వర్గాల విద్యార్థినిలకు ప్రవేశం లభిస్తుందన్నారు. పాఠశాలలో ఖాళీల వివరాలు 6వ తరగతిలో 24, 7వ తరగతిలో 14, 8వ తరగతిలో 5, 9వ తరగతిలో 13, విద్యార్థినీలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 9493874899, 9963471639.

మండల సభ వాయిదా

గన్నేరువరం: మండల సర్వసభ్య సమావేశం వర్షం కారణంగా వాయిదా వేసినట్లు ఎంపీపీ ఒగ్గు దామోదర్ శనివారం తెలిపారు. మండలవ్యాప్తంగా ఉదయం నుండి వర్షం కురవడంతో అసౌకర్యంగా ఉండటంతో వాయిదా వేశామని తెలిపారు.

మట్టి గణపతులతోనే పర్యావరణ పరిరక్షణ

● టీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రామకృష్ణారావు

మానకొండూర్ : మట్టిగణపతులతోనే పర్యావరణ పరిరక్షణ ఉంటుందని టీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జీవి రామకృష్ణారా వు అన్నారు. మానకొండూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఎన్‌జీపీఎస్‌వో అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టిగణపతుల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో మట్టి గణపతులను ప్రతిష్ఠించడంతో వాతావరణ కాలుష్యం నివారించడమే కాకుండా ఆరోగ్యకర వాతావరణం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కేవి మహేందర్, మండల విద్యాధికారి మియాపురం మధుసుదనాచారి, బాలుర, బాలికల పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, రమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎన్‌జీపీఎస్‌వో సభ్యులు పాల్గొన్నారు.



మట్టి గణపతుల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సభ్యులు

వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి



యువజన సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న ఎస్ఐ

గన్నేరువరం: వినాయక చవితి వేడుకలను మండలంలో శాంతియుతంగా జరుపుకోవాలని, మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని, ఒకేబాక్సు పెట్టుకోవాలని ఎస్ఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో యువజన సంఘాల సభ్యులు, మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ప్రజలు నడిచేదారిలో విగ్రహాలు స్థాపించరాదని, విద్యుత్ సరఫరా గురించి నాణ్యమైన వైరు వినియోగించాలన్నారు. మండపాల వద్ద స్వచ్ఛంద సేవకులు ఉండాలన్నారు. ఈ సమావేశంలో యువజన సంఘాల ప్రతినిధులు బొడ్డు సునీల్, గూడూరి సురేశ్, మార్గం మహేశ్, స్వామి, సతీష్, చిగురు అంజయ్య, వెంకటేశ్, తిప్పర్తి ప్రవీణ్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మొక్కల పంపిణీ

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో రైతులకు కొబ్బరి మొక్కలను ఎంపీపీ బూడిద ప్రేమలత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తీసుకున్న ప్రతి మొక్కను నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం సుగుణ, వార్డు సభ్యులు కనకయ్య, కొలిపాక రాజమౌళి, దరిపెల్లి శ్రీనివాస్, కిష్టయ్య, సంపత్, కొంరయ్య, అయోధ్య, రేణుక, గ్రామస్థులు పాల్గొన్నారు.



రైతులకు మొక్కలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రేమలత

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చందనోత్సవం

గన్నేరువరం: మండలంలోని జంగపల్లి, మైలారం గ్రామాల్లో గల అతి పురాతన దేవతామూర్తుల విగ్రహాలకు శనివారం విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు తిప్పర్తి నాగార్జునచారి ఆధ్వర్యంలో చందనోత్సవం నిర్వహించారు. జంగపల్లి గ్రామంలోని గణపతి విగ్రహానికి, మైలారం గ్రామంలో వెంకటేశ్వరస్వామిలకు చందనం చేసి దూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సర్పంచ్ గువ్వ వీరయ్య, వీహెచ్‌పి నియోజకవర్గ ప్రముఖ్ బండి గంగయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు రాములు, రాజ్‌కుమార్, కొంద్ర శ్రీనివాస్, జి కిషన్, ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గణపతికి చందనోత్సవంలో వీహెచ్‌పీ ప్రముఖ్ గంగయ్య

ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ సందడి

మానకొండూర్ : మండలంలోని అన్నారం గ్రామంలోని వరగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో మండలంలోని అన్నారం, గట్టుదుద్దెనపల్లి, గంగిపల్లి, కొండపల్కల, మానకొండూర్, ఈదులగట్టెపల్లి, పచ్చునూర్, లలితాపూర్, ఊటూర్, లక్ష్మిపూర్, వెల్ది, వేగురుపల్లి గ్రామాలలోని ఆంజనేయస్వామి ఆలయాలలో భక్తుల సందడి నెలకొంది. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్య క్షుడు అట్ల గట్టయ్య, ఉపాధ్యక్షుడు మేడి కొండయ్య, ప్రధాన కార్యదర్శి రాచర్ల రామస్వామి, కోశాధికారి వెంకటేశం, సలహాదారులు మహేందర్‌రెడ్డి, నర్సయ్య, సభ్యులు అంతగిరి నర్సయ్య, అశోక్, ఆరెల్లి మురళీ, కుమారస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

మానకొండూర్ : మండలంలోని మానకొండూర్, వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వైద్య సిబ్బంది శనివారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. చెంజర్ల, వేగురుపల్లి, ఊటూర్, రంగపేట, మానకొండూర్, సదాశివపల్లి, ముంజంపల్లి, తదితర గ్రామాలలో వైద్య సిబ్బంది విద్యార్థులకు వ్యాక్సిన్‌లు వేశారు. ఈకార్యక్రమాలలో ఎఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

గ్రామాల్లో...

గన్నేరువరం: మండలంలోని చొక్కారావుపల్లి, చీమలకుంటపల్లి తదితర గ్రామాల్లో శనివారం 15 సంవత్సరాలలోపు పిల్లలకు, విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో మీజల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వైద్య సిబ్బంది వేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బూర శ్రీనివాస్, కుసుంబ నవీన, అంగన్‌వాడీలు శారద, వైద్య సిబ్బంది నీలిమ, శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, ఆశాలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు చర్యలు తీసుకోవాలి

శంకరపట్నం: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలును రాష్ట్రప్రభుత్వం సక్రమంగా అమలు చేసేవిధంగా చర్యలు చేపట్టేలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి కోరేం శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు సమ్మిరెడ్డిలు అన్నారు. వారు శనివారం శంకరపట్నంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ యంత్రాగం రైతు సంక్షేమానికి కృషి చేయాలన్నారు. బ్యాంకులు రైతులకు పంట రుణాల పంపిణీలో జాప్యం చేయడం తగదన్నారు. సమావేశంలో పలువురు బీజేపీ నాయకులున్నారు.

సీఎం రిలీఫ్ చెక్కు పంపిణీ

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ చెక్కును ఎంపీపీ బూడిద ప్రేమలత అందజేశారు. గ్రామానికి చెందిన రమచారపు నర్సయ్య ఇటీవలే అనారోగ్యానికి గురయ్యాడు. వైద్య ఖర్చుల నిమిత్తం తొమ్మిది వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితునికి ఎంపీపీ అందజేశారు. సర్పంచ్ గడ్డం సుగుణ, కనకయ్య, గుంటి కిష్టయ్య,పాల్గొన్నారు.

నేడు అక్షరాస్యత పరీక్ష

తిమ్మాపూర్: మండలంలోని 20గ్రామ పంచాయతీలలో నేడు గ్రామాల్లోని సాక్షరభారత్ కేంద్రాల్లో అక్షరాస్యత పరీక్ష నిర్వహిస్తున్నట్లు సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ వి సంతోష్‌రెడ్డి తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన వయోజనులకు నేషనల్ లిటరిసి మిషన్ అథారిటీ వారు ఎన్ఐవోఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఈ అక్షరాస్యత పరీక్ష నిర్వహిస్తున్నారు. నూతన అక్షరాస్యులు, మధ్యలో బడి మానేసిన వారు, మండలంలో 180 మంది పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ, వయోజన విద్యా కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మోడల్‌స్కూల్, కళాశాలలో 24 సీట్లు ఖాళీ

చిగురుమామిడి: మండలంలోని చిన్నములుకనూర్ గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలోని కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 24సీట్లు ఖాళీగా ఉన్నట్లు శనివారం ప్రిన్సిపల్ కొడిమ్యాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో 4, బైపీసీలో 5, సీఈసీలో, ఎంఈసీలో 14 సీట్లు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 23 బుధవారం రోజున నేరుగా కళాశాలలో సంప్రదించగలరని కోరారు.

రెండు గ్రామాల్లో టీఆర్ఎస్‌వి విద్యార్థి విభాగాల ఎంపిక

చిగురుమామిడి: మండలంలోని రామంచ, ముదిమాణిక్యం గ్రామల్లో శనివారం టీఆర్ఎస్‌వి విద్యార్థి విభాగాల ఎంపిక జరిగినట్లు మండల అధ్యక్షుడు కృష్ణమాచారి తెలిపారు. రామంచ శాఖ అధ్యక్షుని బొమ్మగాని అనిల్, ముదిమాణిక్యం గ్రామ శాఖ అధ్యక్షునిగా కోనేటి రాజు ఎంపిక చేసినట్లు తెలిపారు.

కరీంనగర్‌కు మిడ్‌వైఫరీ ట్రైనింగ్ కళాశాల మంజూరు

● 12 నుంచి 18 డీఎన్‌బీ పీజీ సీట్ల కేటాయింపు

● ఎంపీ వినోద్‌కుమార్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: కరీంనగర్‌కు కేంద్ర ప్రభుత్వం మిడ్‌వైఫరీ కళాశాలను మంజూరీ చేసినట్లు ఎంపీ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో మాత్రమే ఈ కళాశాల మంజూరీకి ప్రతిపాదనలు పంపించగా అందులో కరీంనగర్‌కు మంజూరీ చేశారని చెప్పారు. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో 10 కోట్ల రూపాయల ప్రతిపాదనలతో మంజూరైన మాతా శిశు సంరక్షణ కేంద్రంకు ఎంపీ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో ప్రభుత్వం మరొక 10 కోట్ల రూపాయల కేటాయించి సకల సౌకర్యాలతో ప్రారంభించిన విషయం తెలిసిందే. మిడ్‌వైఫరీ ట్రైనింగ్ కళాశాలలో 18 నెలల కాల పరిమితి కలిగిన ఈ శిక్షణలో 30 మంది నర్స్ ట్రైనింగ్ చేసిన వారికి ఏడాదికి 1.60 కోట్ల రూపాయల ఖర్చుతో, హైదరాబాద్‌లోని ఫెర్నాండెజ్ మెటర్నిటీ హాస్పిటల్ సౌజన్యంతో ఇద్దరు బ్రిటన్‌కు చెందిన డాక్టర్లచే సెప్టెంబర్ 30వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభించబడుతుందని చెప్పారు. దీంతో ఉత్తర తెలంగాణలాంటి వెనుకబడిన జిల్లాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని నర్సులు శిక్షణ మెళకువలు నేర్చుకోవడం వల్ల గర్భిణులకు, పిల్లలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రానికి ఎంబీబీఎస్ చదివిన వారికి 12 నుంచి 18 సీట్లు పీజీలో గైనకాలజీ నిపుణుల కోర్సు మంజూరుకు ప్రతిపాదనలు ఉన్నట్లు ఎంపీ తెలిపారు.

కలెక్టరేట్ పరిశుభ్రత ప్రతి ఉద్యోగి బాధ్యత

జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్



స్వచ్ఛభారత్ కార్యక్రమాలను పరిశీలిస్తున్న జేసీ బద్రి శ్రీనివాస్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: కలెక్టరేట్ పరిశుభ్రత ప్రతి ఉద్యోగి బాధ్యత అని జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో ఉద్యోగులతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని కార్యాలయాల్లోని సిబ్బంది వారికి కేటాయించిన బ్లాకుల వారీగా పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రతి నెల మూడవ శనివారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు కలెక్టరేట్‌లో ఉద్యోగులందరూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జేసీ సూచించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఉద్యోగులందరూ భాగస్వాములై కలెక్టరేట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి డి రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి యాదయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అన్వేషిక ప్రయోగాల పరీక్ష విజయవంతం

కరీంనగర్ టౌన్: జాతీయ స్థాయి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ హెచ్‌సి వర్మ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లో ప్రతి జిల్లాలో నేషనల్ అన్వేషిక ప్రయోగాల నైపుణ్య పరీక్ష 2017 సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సిలో విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షకు 186 మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి హాజరయ్యారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికవుతారని, అనంతరం జాతీయ స్థాయిలో నిర్వహిస్తామని జిల్లా కన్వీనర్ బి ఓదెలుకుమార్ వివరించారు. ఈ పరీక్షను జిల్లా విద్యాధికారి పి రాజీవ్, జిల్లా సైన్స్ అధికారి కె కిషన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, సురేందర్, పాఠశాల చైర్మన్ సిహెచ్ శ్రీనివాసరావు ప్రారంభించారు. విద్యార్థులలో ప్రయోగాల నైపుణ్యం వెలికి తీసే విధంగా ఉందని తెలిపారు. జిల్లా సైన్స్ ఫోరం అధ్యక్షుడు బి పర్శరాములు, కార్యదర్శి రాం కిరణ్, వెంకటరమణ, జయపాల్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, దేవేందర్‌రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, రాజేశ్వర్ రావు, సుధాకర్, పాల్గొన్నారు. అనంతరం పరీక్ష రాసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను జిల్లా విద్యాధికారి రాజీవ్ చేతుల మీదుగాప్రదానం చేశారు.

5 ఓవర్ లోడ్ లారీలను పట్టివేత

తిమ్మాపూర్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందం 5 ఓవర్ లోడ్ లారీలను పట్టుకున్నట్లు కరీంనగర్ ఉప రవాణాధికారి వినోద్‌కుమార్ తెలిపారు. మూడు ఇసుక, 1 ఇటుక, 1 కంకర లారీలను పట్టుకున్నట్లు తెలిపారు.

వాన కురిసే.. రైతు మురిసే..

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ఖరీఫ్ సాగు లక్ష్య సాధనకు దగ్గరలో ఉంది. ఇప్పటికే సాధారణ సాగు విస్తీర్ణానికి మించి వరినాట్లు పూర్తికాగా పత్తిసాగు 97 శాతాన్ని దాటింది. మూడు రోజుల క్రితం వరకు వరిసాగుపై భరోసా కోల్పోయిన రైతాంగం వరుసగా వర్షాలు కురుస్తుండడంతో జోరుగా వరినాట్లు పూర్తి చేశారు. పత్తి, వరి సాగు తర్వాత మొక్కజొన్న మూడో ప్రధాన పంటగా రైతులు సాగు చేస్తుండగా ఇప్పటికే సాధారణ అంచనాలలో 69 శాతం సాగు పూర్తయింది. జిల్లాలో ఈ సంవత్సరం ఖరీఫ్‌లో 1,10,529 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటికే 1,03,329 హెక్టార్లలో సాగు పూర్తయింది. గత సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో 1,02,673 హెక్టార్లలో పంటలు సాగు చేయగా ఈ సారి ఇప్పటికే ఆ లక్ష్యాన్ని రైతులు అధిగమించారు. జిల్లాలో సాగైన మొత్తం విస్తీర్ణంలో 50 శాతం పత్తి పంటనే కావడం విశేషం.

● ఈ సంవత్సరం 55,937 హెక్టార్లలో పత్తి సాగు చేస్తారని జిల్లా వ్యవసాయ శాఖ అంచనా వేయగా ఇప్పటికే 54,655 హెక్టార్లలో పత్తి పంట వేశారు. గత సంవత్సరంతో పోలిస్తే 5 వేల హెక్టార్లలో అధికంగా పత్తి సాగు చేశారు. గత ఖరీఫ్ సీజన్‌లో 49,140 హెక్టార్లలో మాత్రమే పత్తిసాగు చేశారు.

● వరిసాగు సాధారణ విస్తీర్ణం 37,096 హెక్టార్లు కాగా గత ఖరీఫ్‌లో 32,976 హెక్టార్లలో వరి పొలాలు చేశారు. ఈసారి ఇప్పటికే 37,193 హెక్టార్లలో వరి



నాట్లు పూర్తయ్యాయి. మరో వారం రోజులపాటు వరినాట్లు కొనసాగే అవకాశాలున్నాయి.

● మూడో పంటగా మొక్కజొన్న సాగు జిల్లాలో చేపట్టారు. గత ఖరీఫ్‌తో పోలిస్తే మొక్కజొన్న సాగు 40 శాతం పడిపోయింది. మొక్కజొన్న సాధారణ సాగు విస్తీర్ణం 14,743 హెక్టార్లు కాగా గత ఖరీఫ్‌లో 17,319 హెక్టార్లలో మొక్కజొన్న పంట వేశారు. ఈసారి 10,125 హెక్టార్లలో మాత్రమే రైతులు మొక్కజొన్నను సాగు చేస్తున్నారు.

● జిల్లాలో ఇప్పటివరకు 469 హెక్టార్లలో పెసర, 737 హెక్టార్లలో కంది, 52 హెక్టార్లలో మినుము సాగు చేశారు. 8 హెక్టార్లలో సోయాబీన్ పంట వేశారు.

పత్తి పంట సాగు చేసిన రైతులు ఖరీఫ్ సీజన్ పట్ల సంతోషంగానే ఉన్నా వరి రైతులకు మాత్రం ఇప్పటికి పూర్తి స్థాయిలో భరోసా లేకుండా పోతున్నది. వారం రోజుల క్రితం వరకు 69 శాతం మాత్రమే వరిసాగు పూర్తికాగా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరినాట్లు ఊపందుకున్నాయి. గడిచిన నాలుగు రోజుల్లోనే పూర్తిస్థాయిలో వరినాట్లు వేశారు. మరో నాలుగు రోజులపాటు వర్షాలు ఇలానే కురుస్తాయని చెబుతున్న నేపథ్యంలో మరో 10 శాతం వరినాట్లు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.

● ప్రాజెక్టుల్లోకి పూర్తిస్థాయిలో చేరని నీరు

జిల్లాకు ప్రధాన సాగునీటి వనరులైన శ్రీరాంసాగర్, ఎల్‌ఎండీకి నీరు రాకపోవడంతో ఆయకట్టు పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. శ్రీరాంసాగర్‌లో కేవలం 9 టీఎంసీల నీరుమాత్రమే నిల్వ ఉండగా ఎల్‌ఎండీలో 7 టీఎంసీల నీరు వచ్చి చేరింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండితేతప్ప ఆయకట్టుకు నీరందే పరిస్థితి లేదు.

దీంతో వరి పూర్తిగా వర్షాధార పంటగా మారితే దిగుబడి అంతంత మాత్రంగానే ఉంటుందని భావిస్తున్నారు. సెప్టెంబర్‌లో కురిసే వర్షాలతో ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరే అవకాశం లేకపోలేదనే ఆశాభావంతో రైతులు ఉన్నారు. పూర్తిస్థాయిలో పంటలైతే సాగు చేసిన రైతులు వర్షంపైనే భారం వేసి ఖరీఫ్ దిగుబడుల కోసం ఆశలు పెట్టుకున్నారు. వర్షాలు కురవకపోతే బావుల కింద మినహా ప్రాజెక్టు ఆయకట్టు ఏరియాల్లో సాగు చేసిన రైతుల పరిస్థితి కష్టంగా మారే అవకాశం ఉన్నది.

సామాజిక తెలంగాణ కోసం ఐక్యంగా పోరాడుదాం

టీమాస్ జిల్లా ఆవిర్భావ సభలో ప్రొఫెసర్ తిరుమలి

టవర్‌సర్కిల్: రాష్ట్రంలో అసమానతలు లేని సామాజిక న్యాయం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ మేధావుల ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ తిరుమలి అన్నారు. శనివారం కరీంనగర్‌లోని రెవెన్యూ గార్డెన్‌లో సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక, టీమాస్ ఫోరం జిల్లా ఆవిర్భావ సభ నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అనేక కులాలు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు పోరాడాయని, కానీ ఒక్కశాతం ఉన్న రెడ్డి, వెలమ సామాజిక వర్గాలే 20 శాతం మంత్రి వర్గంలో, ప్రజాప్రతినిధులుగా శా



మాట్లాడుతున్న తిరుమలి

సనసభలో అడుగుపెట్టారని అన్నారు. దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక దళితులను మోసం చేశారని విమర్శించారు. టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ గంట సుదర్శన్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 50ఏళ్ల క్రితమే తెలంగాణ రాష్ట్రం ఆవశ్యకతను గుర్తించారని అంబేద్కర్ పుణ్యమా అని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత పదవులు అనుభవిస్తూ అంబేద్కరిజాన్ని మరుగు పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జి నాగయ్య, జాన్‌వెస్లి, శ్రీరాంనాయక్, కోల జనార్ధన్, జిల్లా నాయకులు గీట్ల ముకుందరెడ్డి, ఎస్ సంపత్, సత్యం, భీమాసాహెబ్, వర్ణ వెంకట్‌రెడ్డి, రవికుమార్, మైనార్టీ నాయకులు వసీం అహ్మద్, ఖాలీద్, పాస్టర్ యూనియన్ నాయకులు డేవిడ్ రాజు, వివిధ సంఘాల నాయకులు శేఖర్, వాసుదేవరెడ్డి, రాజవీరు, రాజయ్య, ఎసంపత్, శివరాజ్, సురేశ్, రమేశ్, సదానందం రజనీకాంత్ పాల్గొన్నారు.

అన్నీ ఉన్నా..

సుభాష్‌నగర్: జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన మాతా, శిశు ఆరోగ్య కేంద్రం భవనంలోకి ప్రసూతివార్డును పూర్తిస్థాయిలో తరలించకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 20 కోట్ల రూపాయలను వెచ్చించి అధునాతనంగా నిర్మించిన మాతా, శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి దాదాపు నెలరోజులు గడిచాయి. ఇప్పటికీ పూర్తి స్థాయిలో ప్రసూతి వార్డును తరలించలేదు. రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్‌తో కలిసి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి గత నెల 20న ప్రారంభించారు. ప్రారంభ సమయానికి భవనంలో వైద్యం అందించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయలేదు. దీంతో సుమారు 20 రోజులపాటు ఆ భవనానికి తాళం వేసి ఉంచారు. ఇటీవల కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆకస్మికంగా ఆ సుపత్రిని తనిఖీ చేశారు. మాతా, శిశు ఆరోగ్య కేం ద్రంలో వైద్య సేవలు ఎందుకు ప్రారంభించలేదని అధికారులను ప్రశ్నించారు. పాతభవనంలో ఉన్న మెటర్నటీ వార్డులో ఉన్న పేషంట్లను కొత్త భవనంలోకి మా



బెడ్‌ల పక్కన స్వంతగా ఏర్పాటు చేసుకున్న టేబుల్ ఫ్యాన్లు

ర్చి వైద్య సేవలు ప్రారంభించాలని ఆదేశించారు. వారం రోజుల తర్వాత కలెక్టర్ వచ్చిచూడగా ఓపీ, పిడియాట్రిక్ విభాగాన్ని మాత్రమే కొత్తభవనంలోకి మార్చారు. బాలింతలను మాత్రం ఇంకా పాతభవనంలోనే ఉంచి వైద్య సేవలందించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటలో పేషంట్లను కొత్త భవనంలోకి మార్చాలని ఆదేశించారు. అయినా వైద్యాధికారులు, సిబ్బంది పట్టించుకోలేదు. దీంతో శుక్ర, శని వారాల్లో కురిసిన వర్షానికి మెటర్నటీ వార్డుపై కప్పు నుంచి నీళ్లు కారుతున్నాయి. దీంతో వార్డులో ఉన్న బాలింతలు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత మెటర్నిటి వార్డులో 45మందికి గాను సుమారు 63 మంది పేషంట్లు ఉన్నారు.

ఇటుక బట్టీల వద్ద కూలీలకు వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: ఇటుక బట్టీల వద్ద యజమానులు కూలీలకు అన్ని మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇటుకబట్టీ యజమానులు, జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అక్టోబర్ నుంచి ఇటుకబట్టీల సీజన్ మొదలవుతుందని ఒరిస్సా నుంచి కూలీలను తీసుకువచ్చి పనులు చేయిస్తారని ఈ సంవత్సరం ముందుగానే ఇటుకబట్టీల వద్ద ఆ కుటుంబాలలోని పిల్లలకు స్కూళ్లు, అంగన్‌వాడీలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఇటుకబట్టీల వద్ద అక్టోబరులో మెడికల్ క్యాంపు నిర్వహించాలని వైద్య, ఆరోగ్యశాఖాధికారులను ఆదేశించారు. ఇటుకబట్టీల కూలీల వివరాలను వేరేగా నమోదు చేయాలని సూచించారు. గర్భిణులకు, బాలింతలకు పౌష్ఠికాహారం అందించాలని సంక్షేమ అధికారిని ఆదేశించారు. మూడేళ్ల లోపు పిల్లలకు బాలామృతం, 3-6 సంవత్సరాల పిల్లలకు భోజనం సమకూర్చాలని సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఒరిస్సా నుంచి వచ్చిన కూలీలందరిని లేబర్ ఆఫీసులో నమోదు చేయించాలని వారందరికి ప్రధానమంత్రి బీమా ఇన్స్యూరెన్స్ చేయించాలని ఆదేశించారు. ఇటుకబట్టీల యజమానులు టాటా ట్రస్టు సహకార సంఘాన్ని సంప్రదించి వారికి కావాల్సిన కూలీలను ఎలాంటి అడ్వాన్సు లేకుండా తీసుకోవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ గాంధీ, జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా పౌరసరఫరాల అధికారి ఉషారాణి, స్పెషల్ బ్రాంచి ఏసీపీ సి ప్రభాకర్, బాలికల సంక్షేమ కమిటీ చైర్మన్ జి కొమురయ్య, ఇటుకబట్టీల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

అభివృద్ధిపై దృష్టి సారించండి

● ఎమ్మెల్యేలు చొరవతో పనులు పూర్తి చేయించాలి
● జిల్లా నేతల సమావేశంలో మంత్రి ఈటల రాజేందర్


మంత్రి ఈటల రాజేందర్ ఇంట్లో సమావేశమైన జిల్లా ప్రజాప్రతినిధులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ఏడాది తిరిగేసరికి జిల్లావ్యాప్తంగా ప్రతిచోట అభివృద్ధి కనిపించాలి.. ఎక్కడికక్కడ ప్రజలు తమ ప్రాంతంలో అభివృద్ధి జరిగిందని భావించాలి.. అందుకు ఎమ్మెల్యేలందరు చొరవచూపించి తమ తమ నియోజకవర్గంలో మంజూరైన ప్రతి పనిని పూర్తి చేయించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి ఈటల రాజేందర్ ఇంట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశం జరిగింది. ప్రత్యేకంగా అభివృద్ధి పనులపై దృష్టి సారించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మూడేళ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సాధించిందేమిటనే ప్రశ్నలు వేస్తూ విపక్షాలు విమర్శించడం, పలు ప్రాంతాల్లో వివిధ అంశాలపై ఆందోళనలకు పిలుపునివ్వడం నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అభివృద్ధిని వేగవంతం చేసి విపక్షాల విమర్శలకు పనుల ప్రగతే జవాబిచ్చేలా చూడాలని అధికారపక్షం భావిస్తున్నది. అందుకోసం పార్టీ నేతలందరిని సమాయత్తం చేసేందుకు మంత్రి ఈటెల ఇంట్లో కరీంనగర్ జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావుతోపాటు జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, ఎంపీలు కవిత, బాల్క సుమన్, ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్‌రావు, పాతూరి సుధాకర్‌రెడ్డి, భాను ప్రసాదరావు, జిల్లాకు చెందిన శాసనసభ్యులు గంగుల కమలాకర్, సోమారపు సత్యనారాయణ, దాస రి మనోహర్ రెడ్డి, పుట్ట మధు, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బొడిగె శోభ, రసమయి బాలకిషన్, వొడితెల సతీశ్‌కుమార్, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ సంజయ్ ఈ సమావేశానికి హాజరుకాగా ఎంపీ వినోద్ కుమార్, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు గైర్హాజరయ్యారు. ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులన్నింటిని సకాలంలో పూర్తయ్యేలా చూడాలని ఇప్పటి వరకు జారీ అయిన జీవోలన్నీ ముందుంచుకొని వాటి పనుల ప్రగతి ఎలా ఉందో సమీక్షించుకోవాలని, ఒకవేళ పూర్తికాకపోతే ఎందుకు పూర్తికాలేదో ఏ సమస్యలు అందుకు కారణమవుతున్నాయో తెలుసుకొని పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఈటెల, కేటీఆర్ సూచించారు. ప్రధానంగా అన్ని నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూంల ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి, ఎన్ని టెండర్లు పూర్తి చేశారు. ఎన్ని పనులు ప్రారంభమయ్యాయని తెలుసుకొని మంజూరైన ఇళ్లన్నిటికి టెండర్లు పిలిపించి కాంట్రాక్టర్లతో సమన్వయపర్చుకొని పనులు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలకు సూచించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందువల్ల ప్రతి నియోజకవర్గంలోనూ ఇళ్లు నిర్మించి చూపించాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో కమ్యూనిటీ హాళ్లు, మహిళా సంఘాల భవనాలు, కుల సంఘాల భవనాలు నిర్మించేందుకు కనీసం నియోజకవర్గానికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని మంత్రి ఈటెలను కోరారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో 30 నుంచి 50 కిలోమీటర్ల వరకు పంచాయతీ రోడ్ల నిర్మాణాలకు కూడా నిధులు విడుదల చేయాలని కోరారు. దీనికి మంత్రి ఈటెల సానుకూలంగా స్పందించి అందుకు అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తామన్నారు. ఇక నుంచి ప్రతి నెల జిల్లా ప్రజాప్రతినిధులందరు ఇలాగే సమావేశమై సాధించిన ప్రగతిని సమీక్షించుకోవాలని నిర్ణయించారు. అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి నిరంతరం ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

● కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రి హరీశ్‌రావు ఇంట్లో సమావేశం...

గోదావరి నదిపై నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై శనివారం సాయంత్రం నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఇంట్లో కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు విపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్ అడ్డుతగులుతున్నందున ప్రజాప్రతినిధులందరు వారికి ధీటుగా జవాబిస్తూ ప్రజలకు ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. ఈ నెల 22 నుంచి 26 వరకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై పబ్లిక్ హియరింగ్ ఉన్నందున అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు ఈ పబ్లిక్ హియరింగ్‌కు హాజరై ప్రాజెక్టు నిర్మాణంపై తమ తమ అభిప్రాయాలను చెప్పడమే కాకుండా ప్రజలు ఈ ప్రాజెకును సమర్థిస్తూ ఆ సమావేశంలో తమ అభిప్రాయాలను వెల్లడించేలా చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఈ నెల 22న కరీంనగర్ రేకుర్తి రాజశ్రీ గార్డెన్‌లో, ఈ నెల 24న మెట్‌పల్లిలోని నరేందర్‌రెడ్డి గార్డెన్‌లో పబ్లిక్ హియరింగ్ ఉన్నందున ప్రజాప్రతినిధులందరు వాటికి హాజరై సానుకూల స్పందన వచ్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. ఈ సమావేశానికి ఎంపీ వినోద్ కుమార్, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ మినహా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులందరు హాజరయ్యారు.

బీజేపీతోనే కరీంనగర్, తెలంగాణ అభివృద్ధి

బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: తెలంగాణ రాష్ట్రంతోపాటు ఉత్తర తెలంగాణకు గుండెకాయగా ఉన్న కరీంనగర్‌ను అభివృద్ధి చేయడం కేవలం బీజేపీ వల్ల మాత్రమే అవుతుందని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధిపర్చడంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి పి సుగుణాకర్‌రావు అన్నారు. శనివారం ఆయన ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా టీఆర్ఎస్ నేతలు జిల్లాలో ఎలాంటి అభివృద్ధిని చేయకపోగా సొమ్మొకరిది సోకొకరిది అన్నట్లుగా కేంద్రం నిధులతో జరిగిన అభివృద్ధిని తామే చేశామని చెప్పుకుంటున్నారని విమర్శించారు. జిల్లానుంచి లెదర్‌పార్కు తరలిపోయిందని, ఐటీ పార్కుకు పదెకరాల స్థలం కేటాయించినా ఇప్పటి వరకు దానిని నెలకొల్పలేదని, వ్యవసాయాధారిత పరిశ్రమలకు అవకాశాలు ఉన్నా పట్టించుకోలేదని సుగుణాకర్‌రావు ధ్వజమెత్తారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం బీజేపీ ఉద్యమాలు చేసేందుకైనా సిద్ధమని అన్నారు.

కరీంనగర్‌పై కేసీఆర్, కేటీఆర్‌ల చిన్నచూపు

ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు రాజకీయ భిక్ష పెట్టిన కరీంనగర్ పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని, అన్నం పెట్టిన ఇక్కడి ప్రజలే మీకు సున్నం పెడతారు జాగ్రత్త అంటూ హెచ్చరించారు. తాము ఢిల్లీకి వెళ్లి పత్తి రైతులకు ధర కల్పించడం కోసం కొనుగోలు కేంద్రాలను పెంచాలని కోరామని ఇందుకు కేంద్ర జౌళిశాఖ మంత్రి స్మృతి ఇరా నీ సానుకూలంగా స్పందించారని అన్నారు. రాష్ట్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలు 90 ఉండగా వీటిని 150కి పెంచాలని తాము కోరామని ఆ మేరకు జిల్లాలో కొత్త కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులు ప్రతిపాదనలతో సిద్దంగా ఉండాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దపల్లి-కరీంనగర్-నిజామాబాద్ రైలు మార్గాన్ని పూర్తి చేసి విద్యుద్దీకరణకు 84 కోట్లు కేటాయించిందని, కరీంనగర్‌ను హైదరాబాద్‌తో అనుసంధానం చేసేందుకు మోదీ ప్రభుత్వం మనోహరాబాద్ రైలు మార్గానికి అధిక నిధులు మంజూరు చే సిందన్నారు. ఈ రైలు మార్గాన్ని తామే సాధించామని గొప్పలు చెప్పుకునే ఎంపీ వినోద్ కుమార్, టీఆర్ఎస్ నేతలు కేవలం 29 కిలోమీటర్లు మాత్రమే భూసేకరణ చేసి ఇచ్చారని ఈ కారణంగానే ఆ మేరకే టెండర్లు పిలిచారని అన్నారు. ప్రభుత్వం ఈ రైలు మార్గం కోసం ఇస్తానన్న భూమిని కొనుగోలు చేయడంలో జాప్యం, అలసత్వం ఉన్నాయని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు కన్నబోయిన ఓ దెలు, లింగంపల్లి శంకర్, బోళ్ల వే ణుగోపాల్, కిశోర్, సుజాతరెడ్డి, సిబ్బిడి అనిత, మిర్యాల్‌కార్ నరేందర్, త దితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రా ష్ట్ర కార్యవర్గంలో కొత్తగా సభ్యులుగా నియమితులైన కన్నబోయిన ఓదెలు, లింగపల్లి శంకర్‌ను ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాల్వ నర్సయ్య, చిరు వ్యాపారుల సంఘం నాయకుడు ఠాకూర్ తిరుమల్ సింగ్ సన్మానించారు.


బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఓదెలును అభినందిస్తున్న సుగుణాకర్‌రావు, నాయకులు

రుబెల్లా టీకా వికటించి విద్యార్థినికి అస్వస్థత


అస్వస్థతకు గురైన విద్యార్థిని

ఓదెల: రుబెల్లా టీకా వికటించి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఒకటో క్లాస్ చదువుతున్న ఆకినపల్లి రక్షిత అనే విద్యార్థిని శనివారం తీవ్ర అస్వస్థతకు గురైంది. ప్రభుత్వ వైద్యసిబ్బంది కొంతమందికి తట్టు నివారణ కోసం వివిధ పాఠశాలల్లోరు బెల్లా టీకాలు వేశారు ఈ సమయంలో ఇక్కడి ప్రైవేటు పాఠశాలకు చెందిన రక్షితకు కూడా టీకా వ్యాక్సిన్ వేయడంతో ఇంటికి చేరుకున్న కొద్దిసేపటికి నోటి నుంచి నురుగులు వచ్చాయి. కుటుంబ సభ్యులు ఆందోళన చెంది 108 ద్వారా హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు.

కోతిని మింగిన కొండచిలువ

స్థానికుల చేతిలో హతం

జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ మండలంలోని వెల్దుర్తి గ్రామశివారులోని చెరువుకట్ట సమీపంలో శనివారం కోతిని కొండచిలువ మింగింది. గమనించిన స్థానికులు కొండచిలువను పట్టుకుని చంపివేశారు. గ్రామంలోని రైతులు తమ మొక్కజొన్న తోటలలోకి పనుల నిమిత్తం వెళ్లారు. అక్కడ కోతిని మింగుతూ కొండచిలువ కనిపించిందని స్థానికులు పేర్కొన్నారు.

బంగారు గొలుసు అపహరణ


బాధితురాలు మల్లమ్మ

జమ్మికుంట: గుర్తు తెలియని దుండగులు ఇద్దరు తమ మాయ మాటలతో ఓ వృద్ధురాలి మెడలో నుంచి నాలుగు తులాల బంగారు గొలుసును శనివారం అపహరించారు. ఈ సంఘటన పట్టణ పరిధిలోని ఎంప్లాయీస్ కాలనీలో శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎంప్లాయీస్ కాలనీకి చెందిన వట్టపల్లి మల్లమ్మ అనే వృద్ధురాలు తెల్లవారు జామున ఇంటి ముం దు ఊడుస్తోంది. వృద్ధురాలిని గమనించిన దుండగులు ద్విచక్రవాహనంపై అక్కడే తిరిగారు. తర్వాత కొద్ది సేపటికి మల్లమ్మ వద్దకు వచ్చి అమ్మ కాలుకు దెబ్బతగిలింది కొన్ని మంచినీళ్లు కావాలంటూ మాటలు కలిపాడు. ఇది నమ్మిన మల్లమ్మ నీళ్లు తెచ్చిచ్చిన వెంటనే సదరు దుండగుడు ఆమె మెడలోని నాలుగు తులాల బంగారు గొలుసు లాక్కున్నాడు. అప్పటికే ద్విచక్రవాహనంపై సిద్ధంగా ఉన్న మరో దుండగుడు సహాయంతో అక్కడి నుంచి జారుకున్నారు. స్థానికులు గమనించి వెం బడించినా ఫలితం లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్లు ఇవ్వకుండా సింగరేణి వేధింపులు

మాజీ కార్మికుడి ఆత్మహత్య

గోదావరిఖని: తమకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లాడనే కారణంతో సింగరేణి యాజమాన్యం రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా మాజీ కార్మికుడిని వేధింపులకు గురి చేసింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ బాధలతో గోదావరిఖని చంద్రశేఖర్‌నగర్‌కు చెందిన రిటైర్డ్ కార్మికుడు వేముల నర్సయ్య(63)శనివారం ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు...


నర్సయ్య (ఫైల్ ఫొటో)

నర్సయ్య సింగరేణి పవర్ హౌస్‌లో జనరల్ మజ్దూర్‌గా పని చేసేవాడు. 2008లో పదవీ విరమణ చేయాలంటూ యాజమాన్యం నోటీసులు ఇచ్చింది. తనకు వయసు తక్కువగా ఉన్నా రికార్డుల్లో వయసు ఎక్కువగా పడిందంటూ నర్సయ్య కోర్టును ఆశ్రయించాడు. విచారణ జరిపిన కోర్టు నర్సయ్యకు 7ఏళ్ల సర్వీస్ పెంచుతూ ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఉద్యోగంలో కొనసాగిన నర్సయ్య 2015 ఏప్రిల్‌లో పదవీవిరమణ చేశాడు. అతడికి సంస్థ నుంచి రావాల్సిన బెనిఫిట్లు ఇచ్చేందుకు యాజమాన్యం నిరాకరించింది. కోర్టుకు వెళ్లావు కనుక బెనిఫిట్ల కోసం కోర్టుకే వెళ్లు అంటూ ఇబ్బంది పెట్టినట్టు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అతడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. పెద్ద కూతురుకు పెళ్లై ఒక పాప కూడా ఉంది. కుటుంబ కలహాలతో ఆమె పుట్టింట్లోనే ఉంటోంది.

సింగరేణిలో పదవీవిరమణ చేసిన తరువాత కూడా డబ్బులు రాకపోవడం, కూతురు పుట్టింట్లోనే ఉంటుండడంతో మనస్థాపానికి గురైన నర్సయ్య శనివారం ఇంట్లో కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి భార్య ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్ఐ దేవయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డీఈవోను అడ్డుకున్న విద్యార్థులు, గ్రామస్థులు

● బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉద్రిక్తం

పెద్దపల్లి రూరల్‌: మండలంలోని బ్రాహ్మణపల్లిలో మూసివేసిన ప్రభుత్వ పాఠశాలను తెరిపించాలంటూ శనివారం సుమారు మూడు గంటల పాటు పాఠశాలలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని స్కూల్‌ మూసి వేసి ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌ మీద ఇతర ప్రాంతాలకు, విద్యార్థులను వేరే పాఠశాలలకు తరలించిన విషయం తెలిసిందే. గ్రామానికి ఏ అధికారి వచ్చినా.. ఏ ప్రజాప్రతినిధి వచ్చినా మా బడి గురించి తేల్చి మిగితా కార్యక్రమాలని ఆందోళనలు కొనసాగాయి. ప్రతి రోజు నిరసనలతో పంచాయతీ హైకోర్టు వరకు చేరుకుంది. అయితే ఇదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ విజ్ఞాన సదస్సు చేపట్టారు. గ్రామస్థులు మాత్రం బడి గురించి ఇక్కడ జడ్జిలు తమకు న్యాయం చేసేందుకు వచ్చారనుకుని ఊరంతా అక్కడికి చేరుకుంది. అప్పటి వరకు తమ సమస్య గురించి చర్చకు రాలేదు.ఇంతలో జడ్జి పట్టాభి రామారావు స్వయంగా మేం బడి సమస్య పరిష్కారానికి రాలేదని న్యాయవిజ్ఞాన సదస్సుకే వచ్చామని తెలియజేశారు. ఎందుకు మూసి వేశారో వివరాలు తెలుసుకొని పరిశీలిస్తామని తెలిపారు. ఇంతలో గ్రామస్థులు మా బడి గురించి న్యాయం జరిగిన తరువాతే మిగితా కార్యక్రమాలు నిర్వహించాలని జడ్జిని ప్రశ్నించారు. విద్యార్థి సంఘాలు, విద్యార్థులు గ్రామస్థులు స్కూల్‌ మూసి వేసిన విషయం జడ్జికి వివరించారు. డీఈవో వెంకటేశ్వర్‌రావును బడి మూసివేయడానికి గల కారణాలను జడ్జిలు పట్టాభి రామారావు, రాజేందర్‌లు అడిగి తెలుసుకున్నారు. అయినా గ్రామస్థులు, విద్యార్థులు జడ్జి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య నేను తేల్చేది కాదని ప్రభుత్వ నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటారని జడ్జిలు పేర్కొన్నారు. అవసరమయితే విద్యా కమిటీ చైర్మన్‌, సర్పంచ్‌ కోర్టులో పిటిషన్‌ దాఖలు చేయాలని సూచించారు. అనంతరం అక్కడి నుంచి జడ్జిలు వెళ్లిపోయిన అనంతరం డీఈవో కారుకు అడ్డుకుని ధర్నా చేపట్టారు. పాఠశాల హెడ్‌ మాస్టర్‌ను సస్పెండ్‌ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. సర్పంచ్‌, విద్యాకమిటీ చైర్మన్‌కు తెలియజేయకుండా ఎవరి వత్తిడి వల్ల స్కూల్‌ మూసివేశారో తెలియజేయాలని డిమాండ్‌ చేశారు. మా పిల్లల భవిష్యత్‌ నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రిపుల్‌ ఐటీలో ఏడు సీట్లు సాధించిన మా పాఠశాలను ఏలా మూశారని ప్రశ్నించారు. వారం రోజుల్లో పాఠశాల తెరవకపోతే మా పిల్లల ను మీ ఇంటికి తీసుకు వస్తామని హెచ్చరించారు. లేదంటే అందరం ఇక్కడే పురుగుల మందు తాగి చస్తామన్నారు.



డీఈవోను నిలదీస్తున్న బ్రాహ్మణపల్లి గ్రామస్థులు, విద్యార్థులు

ఎక్కడికి వెళ్లిన ఇంగ్లీష్‌ అవసరమవుతున్నదని ఇక్కడ ఇంగ్లీష్‌ మీడియం నెలకొల్పేందుకు ప్రభుత్వానికి డీడీలు తీసి అప్పగించినట్లు వివరించారు.బడి తెరిచి ఇంగ్లీష్‌ మీడియం విద్య నందించే ఏర్పాటు చేస్తే గ్రామం నుంచి ఒక్క విద్యార్థి కూడా బయటకు వెళ్లి చదువనీయమని సవాల్‌ చేశారు. సోమవారం డిప్యూటేషన్‌మీద ఒక్క హెచ్‌ఎం, ఇద్దరు టీచర్లతో పాఠశాలను తెరిపిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ ఆందోళనలో సర్పంచ్‌ మేకల రాజయ్య, ఎంపీటీసీ కుమారస్వామి, విద్యాకమిటీ చైర్మన్‌ రమేష్‌, తోట కాంతయ్య, మల్లేశం, తిరుపతి, మేకల భాస్కర్‌, వెంకన్న, పిడుగు శ్రీనివాస్‌, ఎల్లయ్య, బాల సాని లెనిన్‌, కాంపెల్లి చంద్రశేఖర్‌, వేల్పుల మురళి, రాజయ్యతో పాటు విద్యార్థులు, గ్రామస్థులున్నారు.

నెల రోజుల్లో వెల్‌నెస్‌ సెంటర్‌లో వైద్యసేవలు



ఆసుపత్రిలో పరిశీలిస్తున్న ఈజీహెచ్‌ఎస్‌ కో ఆర్డినేటర్‌ డాక్టర్‌ పద్మ

● ఈహెచ్‌ఎస్‌, జేహెచ్‌ఎస్‌ సీఈవో డాక్టర్‌ పద్మ

సుభాష్‌నగర్‌: నెలరోజుల్లో వెల్‌నెస్‌ సెంటర్‌లో వైద్య సేవలు ప్రారంభిస్తామని ఎంప్లాయిస్‌ హెల్త్‌ స్కీం, జర్నలిస్టు హెల్త్‌ స్కీం సీఈవో డాక్టర్‌ పద్మ తెలిపారు. శనివారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించారు. అందులోని పాత ఎన్‌సీయూ వార్డులో వెల్‌నెస్‌ సెంటర్‌ ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాలతో పాటు హైదరాబాద్‌లో నాలుగు, సిద్దిపేటలో ఒక వెల్‌నెస్‌ సెంటర్‌ ఏర్పాటు చేసి వైద్య సేవలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ ఆదేశించారని తెలిపారు. అందులో భాగంగానే వివిధ జిల్లాలను పర్యటించి వెల్‌నెస్‌ సెంటర్ల ఏర్పాటుకు తగిన భవనాలను పరిశీలిస్తున్నామన్నారు. వెల్‌నెస్‌ సెంటర్‌లో జనరల్‌ ఫిజిషియన్‌, కార్డియాలజీ, పీడియాట్రిక్‌, డెంటల్‌, ఆప్తాల్మాజీ, ఫిజియోథెరపీ వైద్యులుంటారని తెలిపారు. ఇందులో ఎక్స్‌రే, ఈసీజీ, అల్ట్రాసౌండ్‌, ల్యాబ్‌ వంటి పరీక్షలు కూడా నిర్వహిస్తారని తెలిపారు. సిటి స్కాన్‌, ఎంఆర్‌ఐ ఉన్న ఆసుపత్రితో ఒప్పందం కుదుర్చుకుంటామని తెలిపారు. వైద్యంకోసం హైదరాబాద్‌ లాంటి నగరాలకు రాకుండా ఆ స్థాయి వైద్యసేవలు అందించే ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు కార్పొరేట్‌, సూపర్‌ స్పెషాలిటీ ఆసుపత్రులతో కూడా ఒప్పందం చేసుకొని ఇన్‌పేషంట్లకు వైద్య సేవలందిస్తామని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పథకంలో 24 ఆసుపత్రులు పని చేస్తున్నాయని ఆయా ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు, వైద్య సేవలు అందుబాటులో ఉండి వాటితో ఒప్పందం చేసుకునే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. ఎవరికైనా శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్‌ రెఫర్‌ చేస్తే వారికి అక్కడే వైద్యం అందిస్తామని తెలిపారు. ఆమె వెంట ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్‌ డాక్టర్‌ నాగిశేఖర్‌, ఇతర సిబ్బంది ఉన్నారు.

26 నుంచి రాష్ట్రస్థాయి

చదరంగ పోటీలు

పెద్దపల్లి కల్చరల్‌: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్‌ కళ్యాణ మండపం, రిక్రియేషన్‌ క్లబ్‌లో తెలంగాణ రాష్ట్రస్థాయి చెస్‌ పోటీలను నిర్వహించనున్నట్లు కరీంనగర్‌, పెద్దపల్లి చదరంగ జిల్లా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు మోసం అంజయ్య, గడ్డల శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26, 27 తేదీలలో నిర్వహించే పోటీలకు స్థానిక జిల్లా అభ్యర్థులు రూ.250 ఎంట్రీ ఫీజు, ఇతర జిల్లాల వారికి రూ.300 చెల్లించాలన్నారు. అలాగే ఇతర జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులకు వసతి సౌకర్యంతోపాటు భోజన సౌకర్యం ఉంటుందన్నారు. ఓపెన్‌ కాంపిటిషన్‌లో 20 నగదు బహుమతులు ఉంటాయని, మొదటి బహుమతి 5 వేల నుంచి 20వ బహుమతి రూ.400ల వరకు ఉంటుందన్నారు. ఈ నెల 26 లోపల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. క్రీడాకారులు చెస్‌బోర్డు వెంట తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8919841557, 9515342207 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట

● డిప్యూటీ స్పీకర్‌ పద్మాదేవేందర్‌రెడ్డి

కమాన్‌పూర్‌ : సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేసి అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మండల కేంద్రంలోని ఆది వరహాస్వామి ఆలయం కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగున్నరకోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష బంగారు తెలంగాణ కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రాన్ని సశ్యశామలంగా చేయాలనే సంకల్పంతో కోటి ఎకరాలకు నీరందించే దిశగా కేసీఆర్‌ వృధాగా పోతున్న గోదావరి వరద నీటితో మేడిగడ్డ, అన్నవరం, సుందిల్ల బ్యారేజీ లను ఏర్పాటు చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన మిషన్‌ కాకతీయ, మిషన్‌ భగీరథ కార్యక్రమాలు దేశం లోనే గొప్ప కార్యచరణగా పేరుపొందాయని అన్నారు. రాష్ట్రంలో ఆడపడుచుల ఆత్మగౌరం కోసం మిషన్‌ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీటిని అందించే ఘనత టీఆర్‌ఎస్‌ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్‌ పాలనలో విద్యుత్‌ సరఫరా లేక పంటపొలాలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే నేడు టీఆర్‌ఎస్‌ ప్రభుత్వంలో వ్యవసాయానికి నిరంతరం విద్యుత్‌ సరఫరా చేస్తుందని అన్నారు. రైతాంగాన్ని అభివృద్ధి చేసే దిశగా రైతులకు ఎరువుల భారం కాకుండా రెండు పంటలకు ఎకరానికి ఎనిమిది వేల రూపాయలు ఇస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కార్పోరేట్‌ పాఠశాలలకు దీటుగా సకల సౌకర్యాలు కల్పిస్తూ ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి ఒక లక్షా ఇరవై వేల రూపాలయలు ఖర్చు చేస్తున్న ఘనత కేసీఆర్‌ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం నేడు గొల్లకుర్మలకు సబ్సిడీపై గొర్లను, మత్యకారులకు చేపపిల్లలు, నాయి బ్రాహ్మణులకు అధునాతనమైన హేర్‌సెలూన్‌లకు రుణాలను, రజకులకు దోబీఘాట్‌ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మరో రెండేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంచేయడమే లక్ష్యంగా టీఆర్‌ఎస్‌ ప్రభుత్వం కార్యాచరణ చేపడుతూ ముందుకు సాగుతుందని అన్నారు. సమావేశంలో ఎంపీపీ ఇనగంటి ప్రేమలత , జడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్‌, మంథని సర్పంచ్‌ పుట్టశైలజ, టీబీజీకెఎస్‌ ఉపాధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, వైస్‌ ఎంపీపీ కొట్టె భూమయ్య, సర్పంచ్‌కొంతం సత్యనారాయణ, ఆకుల బాపు ఎంపీటీసీలు గంట వెంకటరమణారెడ్డి, దేవి శ్రవంతి-లక్ష్మీనర్సయ్య, అనురాధ,ఉపసర్పంచ్‌ ఖలీమొద్దీన్‌, టీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, రమేష్‌, తాటికొండ శంకర్‌లు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్‌20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

వృషభరాశి: (ఏప్రిల్‌21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్‌ ఎస్టేట్‌, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి: (మే21-జూన్‌21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్‌, ఫోన్‌ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్‌22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్‌23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్‌24-సెప్టెంబర్‌23): వినోదం, ఫోటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్‌24-అక్టోబర్‌23): సహకార సంఘాలు, యూనియన్‌ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్‌24-నవంబర్‌22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్‌23-డిసెంబర్‌21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్‌ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్‌, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మకరరాశి:(డిసెంబర్‌22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ఆస్పత్రులు, హోటల్‌, క్యాటరింగ్‌ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00	సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20	సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40	సినీపోలీస్ మంత్రమాల్ - అత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45	టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20	సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50	ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30	బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM	ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
